నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

శుక్రవారం సెప్టెంబర్ 06, 2024



విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో
ఉపాధ్యాయుల పాత్ర కీలకం
జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ - ములుగు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, పాఠాలు బోధించడంతోపాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జి సంపత్‌రావుతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు, జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు. విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులు రియల్ హీరోగా నిలిచిపోతారని తాను చదువుకున్న పాఠశాల ప్రిన్సిపల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించానని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంకు ఎంపికైన 15మంది ఉపాధ్యాయులను సత్కరించి సర్టిఫికెట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘల సభ్యులు, టీచర్లు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా రంగంలో ఉత్తమ సేవలందించినందుకు మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికయ్యారు. మండలంలోని రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులు జె సునీల్ కుమార్, చంద్రు గొండ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కే. పున్నం చందర్ లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారిలో ఉన్నారు. వారిని జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అవార్డులతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఈవో రత్నమాల, పిఆర్టీయు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్ సింగ్ , కర్ర యాకుబ్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం అభినందించారు. అలాగే పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురిజాల శ్రీధర్‌రెడ్డి, సోమవరపు యుగంధర్ తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

కాటాపూర్‌లో ఘనంగా గురుపూజోత్సవం


నవతెలంగాణ -తాడ్వాయి



విద్యార్థి లోకానికి జ్ఞాన జ్యోతులు వెలిగించే, విజ్ఞాన సూర్యులు ఉపాధ్యాయులు అని కాటాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని కాటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని, గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం జడ్‌పిహెచ్ఎస్ కాటాపూర్ హెచ్ఎం సుధాకర్‌కు, మిగతా ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలతో అలరించారు. గురువుల ప్రాధాన్యాన్ని వివరించేలా వారు చేపట్టిన ప్రత్యేక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎం బాణాల సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవి అధిరోహించి, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలకుర్తి రోజా రాణి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మహత్తరమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోరంట్ల రాజేష్, సక్రు నాయక్, జీవన్ లాల్, అక్బర్ పాషా, సుతారి పాపారావు, కోడూరు సమ్మయ్య, వెంకటేష్, సామ్సన్, జయపాల్, విజయ, మోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రోజా రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ కాలేజ్ లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి
జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివ శివారెడ్డి

నవతెలంగాణ-మంగపేట



మండలంలో అపరిష్కతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరిస్తూ అభివద్ధి పథంలో నడిపించాలని ఎంపీడీఓ భద్రు నాయక్‌ను జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివరెడ్డి కోరాడు. ఇటీవలే నూత నంగా ఎంపీడీవోగా విధుల్లో చేరిన భద్రు నాయక్‌ను సాంబశివడ్డి మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, మంత్రి సీతక్క మహబూబాబాద్ఎంపీ పోరిక బలరాం నాయక్ సహకారంతో అభివృద్ధి పథంలో మండలాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ప్రస్తుతం వరదలు వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీకాంత్ బెహరా నాయుడు, కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ దేవ నాగేందర్ పాల్గొన్నారు.

బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో సీట్లను పెంచాలి

నవతెలంగాణ-నర్సంపేట

బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో సీట్ల సంఖ్యను పెంచాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కోరారు. గురువారం ఏబీసీడబ్ల్యూవో శంకరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నర్సం పేటలోని ఇంజనీరింగ్, బీఫార్మసీ, డిగ్రీ, పీజీ కళాశాలలో ఉమ్మడి వరంగల్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన అనేక విద్యార్థులు అభ్యసించడానికి ప్రవేశించారన్నారు. బీసీ కళాశాల హాస్టల్లో సీట్ల సంఖ్య పరిమితంగా ఉండడం వల్ల ఇబ్బందులు గురైరతున్నారని తెలిపారు. ప్రయివేటు హాస్టల్‌లో చేరే ఆర్థిక స్తోమత లేకపోవడం, రోజు బస్సుల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లడం వ్యయ ప్రయాసాలతో తీవ్ర ఇక్కట్ల పాలైతూ చదువులను మధ్యలోనే ఆపివేయాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి బీసీ హాస్టళ్లలో సీట్ల సంఖ్యను పెంచి విద్యార్థుల భవిష్యత్‌కు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమబార్, జస్వంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్మూలనకు చర్యలు : ఇన్‌చార్జి కమిషనర్

నవతెలంగాణ -నర్సంపేట

పట్టణంలో పారిశుధ్య నిర్మూలనకై వేగవంతం చర్యలు చేపడుతున్నట్లు ఇన్చార్జి కమిషనర్ ఈసంపెల్లి జోనా తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కమిషనర్ జోనా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పట్టణంలో పారిశుధ్యంపై ప్రధాన కేంద్రీకరించినట్లు చెప్పారు. చెత్తా చెదారం తొలగించి, మురికి నీరు కాల్వల్లో నిల్వ కాకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. దోమలు, ఈగల విజంభణ చేయకుండా ఫాగింగ్, దోమల మందును పిచికారి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇండ్ల ఆవరణంలో పూల కుండీలు, తొలగించిన టైర్లలో నీటి నిల్వ కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాలు ఉన్నట్లు వాతవరణ శాఖ హెచ్చరించినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్షణ సహాయ చర్యలు చేపట్టడానికి ప్రత్యేక సిబ్బంది బందాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉండవద్దన్నారు. వర్షాల వల్ల గోడలు కూలిపోయే ప్రమాదాలు ఉన్నందున ముందస్తుగా సురక్షిత ప్రాంతాలను ఎంచుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే తగు సహాయ చర్యలు చేపడుతామని తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-వరంగల్/ములుగు





ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి లలితాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రాగుల రమేష్ హాజరై మాట్లాడారు. 2023 లెప్రసీ డబ్బులు 2024 లెప్రసీ డబ్బులు, పల్స్ పోలియో ఎన్‌డీడీ సర్వే చేసిన డబ్బులు ఇప్పటివరకు ఆశాలకు ఇవ్వలేదని అన్నారు. మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ పంపించామని చెబుతున్న జిల్లా అధికారులు ఇవ్వకపోవడం సరికాదని విమర్శించారు తక్కువ పారితోషికాలకు పనిచేస్తున్న ఆశాలకు చేసిన పనికి సంబంధించిన డబ్బులు కూడా రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇవ్వడకపోవడమేంటని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆశలకు డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆశాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పోరాటం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఎన్‌హెచ్ఆర్ఎంకు నిధులను తగ్గిస్తూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని దూరం చేస్తున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాల నుండి యూనిఫారంలు ఇవ్వడం లేదని రిజిస్టర్లు ఇవ్వకుండా ఏ విధంగా రికార్డులు రాస్తారని అధికారులను ప్రశ్నించారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే రాబోవు కాలంలో పనులు నిలిపేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుల కే పద్మ, రాజేశ్వరి, రజిత, కవిత, శ్రీవాణి, సూర్యకళ కల్పన రమాదేవి సంధ్య నవమణి సుమలత, సునీతలతో పాటు ఆశాలు పాల్గొన్నారు.

ములుగులో...

దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆల్ ఇండియా కమిటీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది ఎన్హెచ్ఎం స్కీం కింద పనిచేస్తున్నారన్నారు. కరోనా కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ఆశాలను కేంద్ర ప్రభుత్వం నేటికీ గుర్తించడం లేదన్నారు. ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంకు అధిక నిధులు కేటాయించాలని శాశ్వత ఆరోగ్య స్కీమ్‌గా మార్చాలని అన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం నియామకాల్లో ఆశాలకు ప్రమోషన్ విధానాన్ని రూపొందించాలని, క్యాజు వల్ లీవులు,మెడికల్ లీవులు ఇవ్వాలని అన్నారు. ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, సంధ్య, మాధవి, వాణి, సౌజన్య, అన్నపూర్ణ, శోభ, సుమలత, వినోద, సుజాత, కావ్య శ్రీ, జ్యోతి, సరోజన, కవిత, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఓ కార్యాలయంను వదలని వరద ముంపు !

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా ఆర్టీవో కార్యాలయంలోని డ్రైవింగ్ ట్రాక్‌లో ఇటీవల కురిసిన వర్షానికి వరద నీరు చేరింది. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునే వారికి వాహనచోదక పరీక్ష ప్రతి ఒక్కరికి అధికారులు నిర్వహిస్తారు. కానీ, వరద నీరు ఉండడంతో వాహన చోదకులు ట్రాక్ మీద వాహనం నడిపే టప్పుడు అటువైపు వెళ్లకుండా మధ్యలోకి వెళ్లి వెనకకు తిరుగుముఖం పడుతున్న దుస్థితి నెలకొంది. వరుసగా కురుస్తున్న వర్షాలకు ఆర్టీవో ఆఫీస్‌ను వరద ముంపు వదలలేదు. ఇలా అయితే వాహన పరీక్ష నిర్వహించడం కష్టతరంగానే మారిందనీ సిబ్బంది అంటున్నారు. చేసేదేమీ లేక డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించడంలో అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆర్టీవో ఆఫీస్ పూర్తిగా చెరువులో నిర్మాణం చేయడం వల్లే ఆర్టీవో ఆఫీస్‌కు వరద ముప్పు కలిగిందని పలువురు ఆరోపి స్తున్నారు. వందలాది వాహనాలు రిజిస్ట్రేషన్ చేసు కోవడానికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి తదితర పనుల నిమిత్తం వందలమంది ఆర్టీవో ఆఫీస్‌కు వ స్తూ పోతూ ఉంటారు. కానీ, ఆర్టీఓ కారాల్యయం ఆవరణం పూర్తిగా వరద నీరు చేరడం మరోవైపు బురద, తుప్పు పట్టిన వాహనాలు సైతం నిలిచి ఉం డడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టికి అధి కారులు తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



వరద బాధితుల సహాయానికై
గీతాంజలి విద్యాసంస్థల విరాళం

నవతెలంగాణ -నర్సంపేట

వరద బాధితుల సహాయక చర్యలకై గీతాంజలి విద్యాసంస్థలుకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాన్ని ప్రకటించారు. గురువారం గీతాంజలి డీజీ స్కూల్, గీతాంజలి(ఇఎం) హైస్కూల్, శివాని పబ్లిక్ స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం కోసం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు. రూ.65 వేల తొమ్మిది వందలను సేకరించినట్లు విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపిస్తున్నట్లు చెప్పారు. ఆపదల్లో ఉన్న వారిని ఆదుకోవడం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళం ఇవ్వడం అభినందయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి ప్రవీణ్, గిరగాని రాహుల్, గూడూరు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆగిరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వర్షాల వలన నష్టపోయిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆగిరెడ్డి మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వానలకు మండలంలోని దెయ్యాల వాగు, గుండ్లవాగు, చల్ల ఒర్రె, పెద్ద ఒర్రెలను ఆనుకుని ఉన్న పొలాలన్నీ మునిగిపోవడం, ఇసుక మేట పోయడం జరిగిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి రూ.30వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నష్టపహారంగా రూ.10వేలు చెల్లిస్తానని చెప్పడమే కానీ రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను ఎకరానికి రూ.30వేలు సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, అంబాల పోషాలు, అంబాల మురళి, పిట్టల అరుణ్, సిరిపెల్లి జీవన్ జిట్టబోయిన అరవింద్, గొర్ల శ్రీను, గొర్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ - పర్వతగిరి

వర్షాకాలం కావడం తో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీఓ శంకర్ తెలిపారు.మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎస్ రఘులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం, ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ రాజ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి : సీడీపీఓ మల్లీశ్వరి

నవతెలంగాణ -తాడ్వాయి



గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తాడ్వాయి-1 అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూ చించారు. గర్భిణీలు, బాలింతల లబ్ధిదారులకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్లు వంటి వాటి తో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నా యి. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఇన్చార్జి, సూపర్వైజర్ శారద, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రావణి, అంగన్వాడి టీచర్ రజిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ లో ఆరెంజ్ అలర్ట్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన ఏటూరునాగారం కన్నాయిగూడెం, మంగపేట,వాజేడు,వెంకటాపురం మండలాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు ఏటూరు నగరం ఎస్పి శివ ఉపాధ్యాయ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆరెంజ్ అలర్ట్ ఉందని, ఈనెల తొమ్మిది వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసర సమయాల్లో పోలీస్ శాఖను సంప్రదించాలని ఏఎస్పీ తెలిపారు.

సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్ అలజడి

పక్కా సమాచారంతో మావోయిస్టుల డెన్ పై తుపాకుల గుళ్ల వర్షం
తుడిచిపెట్టుకుపోయిన మణుగూరు ఏరియా కమిటీ
చత్తీస్గడ్ నుంచి మణుగూరు వచ్చిన అనతికాలంలోనే అసువులు బాసిన అన్నలు
ఉలిక్కిపడ్డ ఏజెన్సీ గ్రామాలు

నవతెలంగాణ -తాడ్వాయి



భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దు అడవుల్లో ఎన్కౌంటర్ అలజడి కలకలం రేపింది. ఉన్నట్టుండి అతికాలంలోనే సరిహద్దుల్లో ఎన్కౌంటర్ జరగడం ఇది రెండోసారి.. ఎన్కౌంటర్ అలజడితో వరంగల్ ఉమ్మడి జిల్లాలు ఉలిక్కిపడ్డాయి. ఎన్కౌంటర్ వార్త దావానలంలా వ్యాపించడంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయంతో బిక్కు బిక్కుమంటున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్కౌంటర్ల పరంపర కొనసాగుతుంది. గత రెండు రోజుల క్రితం ఛత్తీస్గడ్ ఏరియాలో భారీ ఎన్కౌంటర్ జరిగింది పాఠకులకు విధితమే. ఈ ఎన్కౌంటర్లో అగ్రనేత భగత్ అలియాస్ జగన్ మతి చెందడం మావోయిస్టు పార్టీకి మాయని మచ్చగా మారింది. ఇది ఇలా ఉండగా తాజాగా భద్రాది కొత్తగూడెం- ములుగు జిల్లా సరిహద్దుల్లో కరకగూడెం మండలం మోతే అడవి (రఘునాధపాలెం) సరిహద్దు అడవుల్లో భద్రాది కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ భారీ ఎన్కౌంటర్ జరగడం, రాష్ట్రంలోనే కలకలం రేపింది. మావోయిస్టుల మకాం కనిపెట్టిన పోలీసులు తుపాకుల గుండ్ల వర్షం కురిపించారు. ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మతి చెందగా, ముగ్గురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన పోలీసులను భద్రాచలం హాస్పిటల్లో చేర్పించారు. ఈ ఎన్కౌంటర్లో అగ్రనేత లచ్చన్న కూడా మతి చెందినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అగ్ర నేత వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన వాడని ప్రచారం జరుగుతుంది. కొంతకాలం పాటు ఛత్తీస్ఘడ్ అడవుల్లో తల దాచుకున్న లచ్చన్న పోలీసుల ఉక్కు పాదం ఎక్కువ కావడంతో ఎక్కువ కాలం పాటు అక్కడనే ఉన్నారు. వెసులు బాటు అనుకూలంగా మారాడంతో మావోయిస్టు పార్టీ అతనిని మణుగూరు ఏరియా కమిటీకి బదిలీ చేసింది. దళం పెరగడానికి కావలసిన ఆర్థిక వనరులను కూడబెట్టుకునే క్రమంలో కొరియర్ పోలీసులకు చిక్కినట్లు సమాచారం. పక్కా సమాచారం మేరకు పోలీసులు "డెన్స్"ను చుట్టుముట్టారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఎదుర్కాల్పుల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఏది ఏమైనాప్పటికీ ఏజెన్సీ గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. ఈ సమయంలో ఏం జరుగుతుందోనని ఉక్కిరిబిక్కిరిగా ఆదివాసి గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ముష్కే లచ్చమ్మ అనారోగ్యంతో ఇటీవల మతి చెందారు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఆమె కుమారులు రవి రజనీకాంత్ లతోపాటు కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గురువారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గురువుకు ఎంపీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-నయీంనగర్



తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని, పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్న గురువులందరికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిబిస్ లో తనకు విద్య నేర్పిన గురువు డాక్టర్ శేఖర్ రెడ్డి ని నక్కలగుట్టలోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నా గురువుకు సన్మానం చేయడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. గురువును మించిన దైవం లేదన్నారు. ఒక వ్యక్తి ఎంత ఉన్నతికి ఎదిగిన అతని వెనుక ఒక గురువు నేర్పినవిద్య కారణమన్నారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. దేశ అభివద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. యువతను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను నిర్వర్తిస్తున్న గురువులను గురుపుజోత్సవం సందర్భంగా మనం ఉన్నత శిఖరాలను చేరుకోవడమే వారికీ మనం ఇచ్చే గొప్ప బహుమతి అని అని తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో ఐసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024 -25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ ,ఎంసీఏ కోర్సులో ప్రవేశానికి గాను గురువారం నుండి అడ్మిషన్ ప్రక్రియ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి లాంఛనంగా ప్రారంభించి విద్యార్థికి వెరిఫికేషన్ సర్టిఫికెట్ను అందజేశారు. ఈ వెరిఫికేషన్ లో ఐసెట్ ర్యాంక్ కార్డు, ఎస్ఎస్సి ఇంటర్, కుల ధ్రువీకరణ, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్కార్డు, స్టడీ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేస్తారని, కౌన్సెలింగ్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి తెలిపారు. కౌన్సెలింగ్కు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, కౌన్సెలింగ్ కన్వీనర్ డాక్టర్ అంజన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి పెంకుటిల్లు నేలమట్టం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని సూర్య నాయక్ తండాకు చెందిన జరుపుల బాలు కు చెందిన పెంకుటిల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బుధవారం రాత్రికూలిపోయింది. కూలిపోయే సమయానికి ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి ఇటీవల కురుస్తున్న వర్షాలకు నేలమట్టమైన ఇండ్లను అధికారులతో గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

మున్సిపాలిటీ వద్దంటూ ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీను మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీ చేసే ప్రతిపాదనకు ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలు సేకరించాలని అధికారులకు ఆదేశించిన సందర్భంగా గురువారం ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు నీరు కుళ్ళు ,పెంచికల పేట, గుడెప్పహడ్, కామారం, తిరుమలగిరి ఆయాగ్రామాల ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ మాకు ఆత్మకూరు మునిసిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీలు ముద్దు అంటూ ముక్తకంఠంతో ప్రజా సంఘాలు ప్రజలు పార్టీలకు అతీతంగా గ్రామ సభల్లో ఏకగ్రీవం చేసి అధికారులకు సమర్పించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీలు ఉండాలని సర్పంచ్ వార్డెన్నుల ద్వారానే గ్రామ అభివృద్ధి గ్రామ సమస్యలు తీరుతాయని తెలిపారు. గ్రామ పంచాయతీలో తోనే గ్రామాల్లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయి కానీ మున్సిపాలిటీగా అయితే భూ సమస్యలు జటిలమవుతాయని తెలిపారు. మున్సిపాలిటీ తో ఎలాంటి లాభం లేదని తమ కు అదనంగా ఇంటి పనులు నల్ల పనులు అంటూ ఇబ్బందులు జరవుతాయని తెలిపారు. అధికారులు గ్రామ సభల్లో తీర్మానాలను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-వేలేరు



మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని వేలేరు ఎస్సై ఎ.సురేష్ జెడ్పిహెచెస్ వేలేరు విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ వేలేరులో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎడల గౌరవంతో మెలగాలని వారి సూచనలు తూచా తప్పకుండా పాటించి అభివృద్ధి దిశలో పయనించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో 50 మంది విద్యార్థులకు ఇంగ్లిష్-తెలుగు ప్యాకెట్ డిక్షనరీలను ఎస్సై అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా వాయిదా

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రవ్యాప్తంగా అధిక వర్షాల కారణంగా ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను ఈనెల 13 కి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ అనుగుణంగా రానున్న గ్రామపంచాయతీల ఎన్నికల నేపథ్యంలో ఈనెల 6న గ్రామపంచాయతీ వార్డుల వారిగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించ వలసి ఉండగా అధిక వర్షాల కారణంతో ఈనెల 13 కి వాయిదా వేసినట్లు, అదేవిధంగా ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21 వరకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శిల ద్వారా రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని , అదేవిధంగా రెవెన్యూ అధికారుల ద్వారా తెలియజేసిన ఓటర్ల జాబితాను ఈనెల 26న పరిశీలించి పరిష్కరించి ఈ నెల 28న ఫైనల్ ఓటర్ జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలిపారు.

నయీంనగర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

- బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



నయింనగర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాక డే అన్నారు. నయీంనగర్‌లో నిర్మిస్తున్న బ్రిడ్జి తుదిదశ పనులను కమీషనర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 9న సీఎం రేవంత్‌రెడ్డి బ్రిడ్జిను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉన్నందున పెండింగ్ లో ఉన్న పనులతో పాటు సుందరీకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి, ఎస్ఈ రాజయ్య, హెచ్ఓ రమేష్, ఏఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-సుబేదారి

సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుం టారన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేది ఉపాధ్యా యులేనని తెలిపారు. విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గురువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నా యని అన్నారు. విద్యార్థులను సమగ్ర మూర్తిమత్వంతో గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నవారికి అభినందనలు తెలియజేశారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశభవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులేనని పేర్కొన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే అది ఉపాధ్యాయులతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాలు ఉపాధ్యాయులపైన ఎంతో నమ్మకం కలిగి ఉంటారని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో ఉండడానికి తన గురువులే కారణమని తెలిపారు. తాను డాక్టర్ అవుదామని అనుకున్నానని కానీ కాలేకపోయానని చెప్పారు. తన గురువు కొమురయ్య జాతీయస్థాయిలో క్రీడాకారునిగా రాణించేలా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యనే అన్ని రంగాల్లో రాణించేలా తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఉపాధ్యాయుల పాత్రఎంతో ఉందని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్రగతి నివేదికను డీఈవో వాసంతి వివరించారు. ఉత్తమ పని తీరుతో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 31 మంది ఉపాధ్యాయులను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్యశాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందనలు తెలియజేశారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాల విద్యార్థులు చేసిన స్వాగతంనృత్యం, పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ మానస రాంప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా

- లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట గురువారం గంటపాటు ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి లలితాదేవి కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ మాట్లాడుతూ 2023 లెప్రసీ డబ్బులు, 2024 లెప్రసీ డబ్బులు, పల్స్ పోలియో, ఎన్‌డిడి సర్వే చేసిన డబ్బులు ఇప్పటివరకు ఆశాలకు ఇవ్వలేదని మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ పంపించామని చెబుతున్నా జిల్లా అధికారులు ఇవ్వకపోవడం సరైనది కాదని ఆయన విమర్శించారు. అసలే తక్కువ పారితోషికాలకు పనిచేస్తున్న ఆశలకు చేసిన పనికి సంబంధించిన డబ్బులు కూడా రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇవ్వడకపోవడమేందని ఆయన ప్రశ్నించారు అధికారుల నిర్లక్ష్యం వలన ఆశల కు డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పోరాటం జరుగుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఎన్ హెచ్ ఆర్ ఎం కి నిధులను తగ్గిస్తూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని దూరం చేస్తున్నారని ఆయన విమర్శించారు గత రెండు సంవత్సరాల నుండి యూనిఫారంలు ఇవ్వడం లేదని రిజిస్టర్లు ఇవ్వకుండా ఏ విధంగా రికార్డులు రాస్తారని అధికారులను ప్రశ్నించారు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే రాబోవు కాలంలో పనులను బందు చేసి సమ్మె చేస్తామని రమేష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుల కే పద్మ, రాజేశ్వరి, రజిత, కవిత, శ్రీవాణి, సూర్యకళ, కల్పన, రమాదేవి, సంధ్య, నవమణి, సుమలత, సునీతలతో పాటు ఆశాలు పాల్గొన్నారు.

కోళ్ల ఫారాలను మూసివేయాల అధికారులకు గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని నీరుకుళ్ళకు వెళ్లే మార్గంలో గత కొద్దికాలం క్రితం లేయర్ కోళ్ల ఫారం వెలిసింది. కాగా ఆ ఫారంలో కొన్నిరోజులుగా సుచి శుభ్రత పాటించకపోవడం చేత కోళ్ల ఫారం నుండి దుర్గంధం వెదజల్లుతోందని నీరు కుళ్ళు, పెంచికలపేట, కందిబండ గ్రామాల ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నారు. కాగా గురువారం కోళ్ల ఫారం పరిశీలన కోసం జిల్లా పశు వైద్యాధికారి వెంకట్‌నారాయణ, డిపిఓ రామ్మూర్తిలు వచ్చి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులతో మాట్లాడుతూ కోళ్ల ఫారం ద్వారా దోమలు ఈగలు తదితర క్రిమి కీటకాలు ఎక్కువ గ్రామంలోకి చొరబడి పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని మాపోయారు. ఈ ఫారానికి దగ్గరలో చెన్నకేశవ స్వామి ఆలయం, ఎల్లమ్మ గుడి, కాటమయ్య గుడి, ఉన్నాయని భక్తులు ఆ ఆలయాలకు వెళ్లాలంటే జంకుతున్నారని తెలిపారు. గ్రామస్తులు కోళ్ల ఫారం మూసివేయాలని ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోక పోవడం చేత ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని వాపోయారు. కోళ్ల ఫారం యజమానితో మాట్లాడితే నాకు అన్ని అనుమతులు ఉన్నాయి నాకు అధికారులు, పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని నన్ను ఎవరు ఏం చేయలేరని దాట వేసే ధోరణిలో మాట్లాడుతున్నారని అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులు కోళ్ల ఫారాన్ని తనిఖీ నిర్వహిస్తున్నా క్రమంలో ప్రతీవ్యక్తి తమ గోడును వెల్లబోసుకుంటూ ఈ ప్రదేశం నుండి కోళ్లఫారాన్ని మూసివేసి తరలించాలనికోరారు. కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, పశు వైద్యాధి కారి ధర్మ నాయక్,ఎంపీఓ విమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏడిఏ



నవతెలంగాణ-ఆత్మకూరు

'అన్నదాతలకు కన్నీళ్లు మిగిల్చిన భారీ వర్షాలు' అనే శీర్షికతో సోమవారం 'నవతెలంగాణ'లో వార్తా ప్రచురించడం జరిగింది. ఈ వార్త పై స్పందించిన ఎడిఏవంగ రవీందర్ స్థానిక ఏఈవో ప్రవళికతో కలిసి ఆత్మకూరు మండలంలోని అక్కంపేటలో పాడైపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం పంటలు పాడైన రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి మొక్కజొన్న పంట వేసుకుంటే చేతికి కొచ్చే దశలో భారీ వర్షాలకు పంట పూర్తిగా నేలమట్టమై పాడైపోయింది. తమకు ప్రభుత్వం ఆదుకునేలా తగు కషి చేయాలని రైతులు అధికారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎడిఏ మాట్లాడుతూ పంటలను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని ఏవోకు సూచించారు.

ఉచిత కుట్టుశిక్షణతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు

ఉచిత కుట్టుశిక్షణతో మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గురువారం మండలం నందనంలో సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతంగా ఉండి ఫ్యాషన్ డిజైన్ లో ఉన్నత శ్రేణులు అందుకోవాలని సూచించారు. మార్కెట్ కు అనుసంధానంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టుమిషన్లు ఇచ్చేవిధంగా బాధ్యత వహిస్తాను అని హామీ ఇచ్చారు. కుట్టు మిషన్ శిక్షణ ఉచితంగా ఇవ్వడం చాలా సంతోషకరమని సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మని శేఖర్ రావు, మాజీ సర్పంచ్‌లు మంజుల యాదగిరి, మండల శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్ సాంబయ్య బండి సంపత్ శ్రీనివాస్ రావు, అంగన్వాడీ టీచర్లు టి.జానకి దేవి, రాజియాబేగం,



బి.పులమ్మ జి.వాణి, సీసీ ఐకేపీ రమేష్‌బాబు, కళ్యాణ్, స్వర్ణలత, మానస, లావణ్య, జన్ను అరుణాకర్, ఎర్రోళ్ల ప్రసాద్,మహేష్, సంపత్, కుమారస్వామి, ఎండి పాషా, టీచర్ వై వెంకట్ లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి లలితాదేవి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ లలితదేవి మాట్లాడుతూ ఆత్మకూర్ వైద్యాధికారి డాక్టర్ స్పందన, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రస్తుత సీజన్ లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని సూచించారు. అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ ఓ జునేది, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమాలో ఘనంగా మదర్‌థెరిసా వర్ధంతి



నవతెలంగాణ-ఎస్వీవోస్ కాలనీ

కాజీపేట ఫాతిమా నగర్ పారిష్ కౌన్సిల్ ,మదర్ థెరిసా కమిటీ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ జంక్షన్ లో గురువారం నిర్వహించిన పునీత మాథర్ థెరిసా 27వ వర్ధంతి , 8వ పునీత పట్ట వేడుకల్లోవరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పీఠాధిపతి డా. ఉడుములబాల ముఖ్య అతిథులుగా పాల్గొని మథర్ థెరిసా విగ్రహానికి పూలమాల వేసి, నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నివేల కోట్లు ఉన్న సమాజ సేవచేసే తత్వం లేకుంటే బ్రతికిన వదానే,మథర్ థెరిసా లాంటి మహోన్నతమైన మాతమూర్తి కదలాడిన నేలపై మనలో మార్పు రాకుంటే వధా అని అన్నారు. భవిష్యత్ తరాలకు హింస మార్గాలలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, మథర్ థెరిసా ఎంచుకున్న మార్గంలో రాబోవు తరాలు నడవాలని కోరినారు. మథర్ థెరిసా సేవ, జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురణ చేసి విద్యార్థులు బాల్య దశలోనే అభ్యసించేలా చేయాలన్నారు. ప్రపంచంలో కల్మషంలేని ప్రేమ తల్లిది మాత్రమేనని నమ్మే వ్యక్తుల్లో తాను ఒకరని అటువంటి తల్లి పేరును ముందుగా పలుకుతూ మథర్ థెరిసా అని పిలుస్తున్నమాని గుర్తు చేశారు. 12ఏళ్ల వయసులోనే సేవ భావాన్ని కలిగి నిరుపేద, అనాథ పిల్లలకు అండగా ఉన్నటువంటి మథర్ థెరిస్సా వేడుకలో పాల్గొనడం చాలా చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ని మత పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు అందరు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురువులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రైమ్ కేర్ హాస్పిటల్ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కిషన్‌పుర సీడీసీ కాలేజీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను గురువారం మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో కూడిన నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం హాస్పిటల్ యాజమాని డాక్టర్ పోలాస రమేష్ మాట్లాడుతూ వైద్య వత్తి దేవుడు ఇచ్చిన వరమని ఎంజిఎం హాస్పిటల్ లో ప్రొఫెసర్ అఫ్ ప్రిడియాక్టర్స్‌పిల్లలు, ఊపిరి తిత్తులు స్పెషలిస్ట్ గా పని చేసి రిటైర్డ్ అయ్యానని అన్నారు. 50 పడకల తో ప్రైమ్ కేర్ హాస్పిటల్ ను పెట్టడం జరిగిందని పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని లక్ష్యం అన్నారు. ట్రై సిటీ, గ్రామాల నుండి వచ్చిన వారికీ మెరుగైన వైద్యం అందిచడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, పొడిశెట్టి విష్ణువర్ధన్,చోల్లేటి కృష్ణ మాచారి, ప్రజా ప్రతినిధులు, డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైమండ్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భీమారంలో డైమండ్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈఅత్యద్భుతమైన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయుల గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముప్పిడి జగదీశ్వర్ , డైరెక్టర్లు బందు వెంకట్ , యాట మహిపాల్‌రెడ్డి, కనకరాజు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియ, అటవీ రెవెన్యూ భూములు రీ కన్సలేషన్ తదితర అంశాలపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ భూముల సమస్య పరిష్కారానికి ఆయాశాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని సూచించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలు నిర్మాణానికి బీరసాగర్ నుండి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని తెలిపారు. రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అటవీ భూములకు పీసీసీఎఫ్‌కు ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4మండలాల్లోని 45,280 ఎకరాల ఆయకట్టు సాగుకు నీరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు అని, 14చెరువులు ద్వారా 63 గ్రా మాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు. అనంతరం అటవీ, రెవెన్యూ భూముల వివరాలను మండల వారీగా సర్వే నంబర్స్ ప్రకారం సమీక్షించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ఇరు శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని అన్నారు. అటవీశాఖ అధికారి వసంత, ఆర్డీఓ మంగిలాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మెగా ప్రాజెక్టు పీఓ పాషా, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల పాత్ర కీలకం'

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఎంపీపీఎస్ పా ఠశాలలో గురు వారం ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేప ల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆర్ తిరుపతి మాట్లా డుతూ.... ఆధునిక కాలంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు పసుల శంకర్ నేత రాజ్‌కుమార్, సునీత, ప్రకాశ్ బాబు, శరత్, మల్లేశం, రషీదా, సర్వత్ సుల్తానా, అంజుమ్ సిద్ధిఖీ పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



గణపురం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హై స్కూల్‌లో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్క రించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహిం చారు. పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. పాఠశాల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు కలిసి పాఠశాల యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణానికి, క్రియాశీల భూమికకు ఉపా ధ్యాయులు గురుతర బాధ్యత కలిగి ఉన్నారని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్సుకు మండల ఉపాధ్యాయుల ఎంపిక

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు జూకల్ ప్రభుత్వ పాఠశాల పిజిహెచ్ఎం జి కృష్ణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మోడల్ స్కూల్‌కు చెందిన జి శ్రీకాంత్, టీ రాకేష్ కూడా బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా బెస్ట్ టీచర్స్ గా అవా ర్డుకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం నుండి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మహాదేవపూర్ బాలుర ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు, మహాదేవపూర్ బాలికల తెలుగు పండిట్ ఉపాధ్యాయులు జి రాజ య్య, మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు సంజీవరెడ్డి, మాదారం పాఠశాల సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు రవి, మినాజీపేట స్కూల్ అసిస్టెంట్ సురేష్ ఎంపిక అయ్యార. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత రెండు మండలాల ఉపాధ్యాయులు, అమ్మ పాఠశాల యాజమాన్య కమిటీలు కలిసి వారికి అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-చిట్యాల



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్‌లో కరస్పాండెంట్ ఎండి రాజమహమ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రం లోని కాకతీయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా గొప్పదని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా నర్సయ్య

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుంప నర్సయ్య, గౌరవాధ్యక్షులుగా అందే రమేష్, ఉపాధ్యక్షులుగా అందే శంకర్ ప్రధాన కార్యదర్శిగా బూర ప్రవీణ్, కోశాధికారిగా దుంప రమేష్, సహాయ కోశాధికారిగా సామల చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా దుంప రాజమౌళి, నాగుల శంకర్, మోత్కూరి రవి, బూర ఈశ్వర్, ముఖ్య సలహాదారులు రబ్బ చంద్రయ్య, వావిలాల సంపత్‌కుమార్, దుంప సారయ్య, దుంప రాములు మండల సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతుల ఆత్మహత్యలపై ఆర్డీఓ విచారణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మల్హర్‌రావు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో గత పదేళ్ల క్రితం ఆత్మహత్యలు చేసుకున్న రైతులపై గురువారం భూపాలపల్లి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి మాలోత్ మంగిలాల్ నాయక్ స్థానిక తహసీల్దార్ రవికుమార్ తో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పది నుంచి పన్నెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్యలు చేసుకున్న మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో కొలిపాక కొమురయ్య (31,08,2017), మల్లంపల్లి గ్రామంలో జింకల రవిందర్ 28, 02, (2018), కుంభంపల్లిలో వేమునూరి పోచయ్య (23,11,2014) తదితర మృతుల గ్రామాల్లో పర్యటించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, ఏఈఓ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులే

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. స్థానిక ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు 2024 నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డీఈఓ రాజేందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి తో కలిసి ఆయన హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తనకు విద్యార్థి దశ నుండి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండేదని, తన గురువు కిష్టయ్య కోరిక మేరకు రాజకీయ ఆరంటేట్రం చేశానని అన్నారు. తన గురువు చెప్పిన మాట నేటి నాకు బాట అయిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు ఇస్తే వాటిలో రూ.3కోట్ల70 లక్షల గురుకుల పాఠశాలల అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు సమాజానికి రోల్ మోడల్ అని, విద్యార్థుల భవిష్యత్ తరగతిలో తీర్చిదిద్దే గురువుల రుణం ఎప్పటికి తీర్చుకోలేమని అన్నారు. అనంతరం ఎంపిక చేసిన 37 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరువేరుస్తున్నామని అన్నారు.ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ రవీందర్, కురుమిళ్ళ రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇసావత్ దేవాన్, రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య పాల్గొన్నారు.



చిట్యాల : పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కులను 20 మంది లబ్ధిదారులకు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు దొడ్డికిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 28మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు గురువారం పంపిణి చేశారు.

మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల

ఆస్పత్రిలో చేరిన రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును, డాక్టర్ షెడ్యూల్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. జ్వరాలు ప్రబలే గ్రామాలను ట్యాగ్ చేసి ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని అన్నారు. రోగుల వివరాలు ఆన్లైన్‌లో నమోదు పద్ధతిని పరిశీలించారు. రోగులను పలకరించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రేపాక గ్రామానికి చెందిన కె లక్ష్మి నారాయణ ఆసుపత్రికి ఎముకలు, న్యూరో వైద్యలను నియమించాలని,



ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి తేవాలని కోరగా ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. చికిత్స పొందుతున్న చల్లగరిక గ్రామానికి చెందిన ఎం అర్చన, 13 సంవత్సరాల బాలికను వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ చికిత్సకు ఆసుపత్రికి వచ్చిన ప్రథమ బాలిక అని, ప్రస్తు తానికి డెంగీ నుండి పూర్తిగా కోలుకున్నదని వైద్యులు తెలుపగా ఆరోగ్యం పూర్తిగా కుదుట పడే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. వైద్య సేవల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నీటి లీకేజీని పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలన్నారు. ఇందుకు అశాల ద్వారా గర్భిణుల జాబితా సేకరించి నిరంతరం పర్య వేక్షణ చేయాలని సూచించారు. పాము, కుక్కకాటు మందులు అందు బాటులో ఉంచాలని తెలిపారు. క్రిమి సంహారక మందులు సేవించి బల వన్మరణానికి పాల్పడుతున్న కేసుల గురించి కార ణాలను అడిగి తెలుసుకు న్నారు. ప్రజలకు వైద్యులు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వైద్యులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.. గురువులకు సత్కారాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, ఉపన్యాసకులు విద్యార్థులతో కలిసి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం రవీందర్, ఉపన్యాసకులు నరేందర్, ప్రవీణ్, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, భరత్ రెడ్డి, జైపాల్, రవి, ఉమామహేశ్వరి, కళాశాల సిబ్బంది రవి, కిరణ్ పాల్గొన్నారు.



ఎస్ఎస్‌వీఎంలో ..

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎస్ఎస్‌విఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమకు నచ్చిన టీచర్స్‌కు పూలమాలలు వేసి సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ టీచర్స్‌ను సత్కరించారు. పాఠశాల హెచ్ఎం శ్రీలత, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు.

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి పురస్కరించుకొని కళాశాలలో ఘనంగాకు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వి రమేష్ డాక్టర్ పి రాజు, డాక్టర్ మాధవి, జి రమేష్ డాక్టర్ రజిత, మున్నయ్య, సిహెచ్ రాజేందర్, రవీందర్, మాధురి, తదితరులు పాల్గొన్నారు.







గణపురం : డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం దేసు సతీష్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు కలిసి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ హెచ్ఎం సతీష్ కుమార్. కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత శిఖరాలకను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమార స్వామి, శకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, స్వామి, దేవేందర్, సదానందం, తిరుపతి, సత్యానారాయణ, ముస్తాఖ్, హేమలత, పీడీ సరిత, తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

భూపాలపల్లి టౌన్ : సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలగూరి హరికృష్ణ అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన, ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్వేపల్లి ఆశయాలను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అనంతరం పాఠాలు బోధించిన విద్యార్థులు, కళాశాల లెక్చరర్లను సన్మానించారు. కళాశాల అధ్యాపకులు మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, రవీందర్, నరేష్, ప్రవీణ్, రాజు, మమత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లా స్థాయి 2024-25 విద్యా సంవత్సరానికి మండలం నుంచి నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు. మండలంలోని కొయ్యూర్ గ్రామంలో విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్స్‌పాల్ అండ్ కర స్పాండెంట్ ఎంకె సుదర్శనన్, డబ్బగట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయుడు గజాడి మహేష్, తాడిచెర్ల హైస్కూల్ ఉపాధ్యాయుడు శివలింగం, రుద్రారం గ్రామంలోని విజ్ఞానజ్యోతి ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ బి రాజబాబు తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. దీంతో గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, డీఈఓ రాజేందర్ చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి ఆత్మీయ సన్మానం

- విద్యార్థులకు ఐడీ కార్డు, టై బెల్ట్ బహూకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని చిన్నతూండ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బెజుగం సతీష్ కుమార్‌కు గురువారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్‌ను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియారు. చిన్నతుండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డు, టై బెల్ట్, స్టీల్ వాటర్ బాటిల్లు విద్యార్థులకు సతీష్ కుమార్, పినుమల్ల నరసింగం బహూకరించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల కాంప్లెక్స్ హెచ్ఎం మల్క భాస్కర రావు ,చిన్న తూండ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, రమాదేవి, మాజీ సర్పంచులు కోట లావణ్య శ్రీనివాస్, పులిగంటి మమతా నరసయ్య,గ్రామస్తులు నాంపల్లి మల్లయ్య, శ్రీశైలం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

- 2 కేజీల గంజాయి స్వాధీనం రిమాండ్‌కు తరలింపు
- భూపాలపల్లి డీఎస్పీ ఎ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు తెలిపారు. భూపాలపల్లి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. గురువారం చిట్యాల సీఐ డి మల్లేష్ పర్యవేక్షణలో ఘనపూర్ ఎస్ఐ అశోక్ సిబ్బందితో రవినగర్ గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు దాసరి రాములు, మిట్ట పల్లి ప్రశాంత్ అను మానాస్పద స్థితిలో ఆటోలో కనిపించారు. ఆటోను తనిఖీ చేయగా డ్రైవర్ సీటు కింద కవర్‌లో దాదాపు 2 కేజీల గంజాయి లభించింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. ఒరిస్సా లోని మల్కనగిరి జిల్లాలో కొండపరివాహక ప్రాంతంలో రమేష్ వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి గణపురానికి తీసుకొచ్చినట్టు ఒప్పుకున్నారు. గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, గంజాయి సమాచారం ఉంటే డయల్ 100కు గాని, స్థానిక పోలీసులకు గాని తెలపాలన్నారు. గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన చిట్యాల సిఐ డి. మల్లేష్, ఘనపూర్ ఎస్సై అశోక్, సిబ్బంది రాజు, నేతాజ్, శ్రీనివాసులు, యాకేష్‌ను అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. గురువారం లారీ యజమానులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ.. రహదారికి ఇరువైపులా లారీల పార్కింగ్‌ను తొలగించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. వాహన దారులు సంబంధిత వాహన పత్రాలు కలిగి ఉండాల న్నారు. సిఐ డి నరేష్‌కుమార్, ఎస్సై సుధాకర్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వినియోదారుల హక్కుల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

భూపాలపల్లి వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం వినియోగదారుల హక్కులు, వస్తువు నాణ్యత సంబంధించిన పోస్టర్‌ను ఆర్ఐ బి రాజు ఆవిష్కరించారు. భూపాలపల్లి వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షురాలు మేడిపల్లి సావిత్రి పాల్గొని మాట్లాడారు. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 6న " వినియోగదారుల ప్రతినిధుల బాధ్యతలు - వినియోగదారుల సేవలలో భాగస్వామ్యంగా 'ప్రభుత్వ రంగ సంస్థల బాధ్యతలు' అనే అంశంపై దేశ వ్యాప్తంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నిజామాబాద్ వ్యాపార లావాదేవీల్లో హైదరాబాద్ తరువాత, రెండవ స్థానంలో ఉన్నందున వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డి మోబినుద్దీన్, జూనియర్ అసిస్టెంట్లు ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్, శివ, ఏఎస్ఓ సాయిలు పాల్గొన్నారు.

కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం

- నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య

నవతెలంగాణ-గణపురం

వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం ఆయనతో పాటు హైకోర్టు అడ్వకేట్ కశ్యప్ కోటగుళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు అనంతరం స్వామివారి పట్టువస్త్రాలను సమర్పించారు. కోటగుళ్ల గోశాల గోమాతలకు పండ్లు అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాయి చైతన్య కశ్యప్‌ను ఘనంగా సన్మానించారు. అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సరైన పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ -1 లో పోషణ అభియాన్ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గర్భిణీలు అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను విధిగా తీసుకోవాలని, తద్వారా రక్తహీనత పూర్తిగా తగ్గిపోయి శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, ఆశ లు స్వప్న, అరుణ, తదితరులు ఉన్నారు.

ఏఎస్పీ కిషన్‌ను కలిసిన జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ జిల్లా ఏఎస్పీ బోనాల కిషన్‌ను గురువారం జయశంకర్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోనాల కిషన్‌కు పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీ, కోశాధికారి నూతల రవికుమార్, నెరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోపరాజు రాజు, భూపాలపల్లి మండల కోశాధికారి అముదాల మహేందర్, కొరె సదానందం, మల్లేష్, ఇమ్రాన్, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నర్మెట్ట

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 56 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కెసిఆర్ పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకాలు నేడు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగాఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో నియోజకవర్గానికి దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కోసం రూ.200 కోట్లు కేటాయిస్తే జనగాం నియోజకవర్గం సస్యశ్యామలమవుతుంది..తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు 4 మోటార్లు ఆన్ చేసి చెరువులు నింపాలి..తదితర సమస్యల గురించి అడిగడం జరిగిందన్నారు. నియోజక వర్గ ప్రజల తరుపున ఎల్లప్పుడూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత నీలిమ హాస్పిటల్ చికిత్స అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మైపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గద్దెల నర్సింగరావు, మండల అధ్యక్షుడు సురేష్, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.గౌస్, మాజీ సర్పంచ్‌లు కమలాకర్, శివరాజు, మీరు రాణి సుధాకర్, పెద్ది రాజీరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-పాలకుర్తి

పోలింగ్ నిర్వహణపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయం విద్యార్థిని విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించడంతోపాటు ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నికల సరళి విధానంప వివరించారు. ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం ఓట్ల లెక్కింపు గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించామని తెలిపారు. ఎన్నికల సరళిపై అవగాహన కల్పించడంతో పాఠశాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఆర్ఐ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని చెన్నూరు శివారు జటోతు తండాలో మూడు క్వింటాళ్ల రేషన్‌బియ్యం నిలువ ఉండడంతో గురువారం రెవిన్యూ ఇన్స్పక్టర్ రాకేష్ దాడులు నిర్వహించి నిల్వఉన్న రేషన్ బియ్యాన్ని సిజ్ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని అందిస్తుంటే కొంత మంది రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా నిలువ చేస్తున్నారని తెలిపారు. రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయన్న సమాచారాన్ని తెలుసుకొని దాడులు నిర్వహించి మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని చేశామని ఆర్ఐ రాకేష్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన, విక్రయించిన చర్యలు చెప్పవని హెచ్చరించారు.

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-నర్మెట్ట

పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మరిమిట్ట మండలంలోని వెల్దండ గ్రామాల్లో బాలగోని రాజు, నర్సింగ్‌రావు, అమ్మాపూర్ గ్రామానికి చెందిన చెక్కిళ్ళ వెంకటేశ్వర్లుకు మంజూరైన చెక్కులను బాధితులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జయారంనాయక్, బైరగొని అంజయ్య, పర్శరాములు, నరసిములు, శ్రీధర్, బాలనర్సు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని శివునిపల్లి గ్రామంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు అందించారు. అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవలు, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడినరోగులకి ప్రత్యేక వైద్యసేవలందిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ సుమన్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సౌఖ్య, డాక్టర్ సంధ్య, డాక్టర్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో నిరుపేద గుగులోత్ జుమాని అనారోగ్యంతో మరణించగా గురువారం మతురాలి దహన సంస్కారాల నిమిత్తం యువసేన యూత్ ఆధ్వర్యంలో రూ. 20వేలకు పైగా చందాలు వేసుకుని సాయం అందించారు. ఈకార్యక్రమంలో బాపు నాయక్, బాలు నాయక్, చింతల భాస్కర్, గుగులోత్ ప్రేమ్, భూక్య తిరుపతి, మధు, రాజు, రవి, సంజీవ, కుమార్, భిక్షపతి, కనకాచారి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టణ సమీపంలో జనగామ మండలం యశ్వంతపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఉడుముల ఆస్పత్రి ఆధ్వర్యంలో పర్యవేక్షణలో నడుస్తున్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఇదే సందర్భంగా నిర్వహించిన స్వయం పాలనా దినోత్సవంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా, మండల విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించి ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఇన్నమ్మ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ, ఉపాధ్యాయులు అనిత, కరుణ, మేరీ నిర్మల, స్నేహ, జ్యోతి, సునిత, పరిమళ ప్రియ, తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

పాలకుర్తి : సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను శాలువాలతో క్రమంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు దిక్సూచి లాంటి వారిని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల ఉపాధ్యాయ సంఘాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి పీజెడ్సి ఎర్రబెల్లి రాఘవరావు, జెడ్ సి బజ్జూరి వేణుగోపాల్, క్లబ్బు కార్యదర్శి చిదురాల మహేందర్, కోశాధికారి పబ్బ సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలం లోని గుమ్మడవెల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ బీకోజి అధ్యక్షతన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులందరికీ స్వీట్స్ బిస్కెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆఫ్ అధ్యక్షులు దారం అశోక్, ప్రధాన కార్యదర్శి మెతుకు అనంతరాములు, కార్యదర్శి బేలిదే శ్రీధర్ , మొదటి ప్రధాన కార్యదర్శి గోడిశాల శివరామకృష్ణ, వాసవి క్లబ్ సభ్యులు దేవినూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకుల సౌకర్యార్థం ఎలక్ట్రికల్ ఆటోల ఏర్పాటు : డీఆర్‌డీవో



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి, బమ్మెర, వల్మిడి ప్రాంతాలను సందర్శించేందుకు పర్యాటకుల సౌకర్యార్థం ఎలక్ట్రికల్ ఆటోలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని డీఆర్‌డీఓ పిడి వసంత తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సోమనాథుడి ఆడిటోరియాని ఏపీడీ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తి పథకంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఎలక్ట్రికల్ ఆటోలను సమకూర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సోమనాథుడి ఆడిటోరియం వద్ద సందర్శకుల కోసం మహిళా శక్తి పథకంలో హోటల్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని తెలిపారు. పర్యాటకంగా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాయని ఈ ప్రాంతాల చరిత్రను పర్యాటకులకు వివరించేందుకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవర్లు గైడ్‌గా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్ అధ్యక్షురాలు గిరగాని సుధ, జిల్లా కార్యదర్శి ప్రమీల, ఏపిఎం నరేందర్, సీసీ అనురాధ, వివోఏలు అనిత, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జనగామ ప్రజలపై డెంగ్యూ పంజా











- జిల్లాలో 147 కేసులు నమోదు
- విష జ్వరాలతో కుప్పకూలుతున్న ప్రజలు
- మొద్దు నిద్రలో జిల్లా వైద్యశాఖ
- ఆందోళన చెందుతున్న ప్రజలు
- నిర్లక్ష్యపు వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం
- మెడికల్‌ఎమర్జెన్సీ ప్రకటించాలని ప్రజాసంఘాల డిమాండ్

నవతెలంగాణ-జనగామ

జనగామ ప్రజలపై డెంగ్యూ పంజా విసురుతుంది. అధికారికంగా వందల సంఖ్యలో డెంగ్యూ బారినపడగా వేలసంఖ్యలో ప్రజలు విషజ్వరాలకు గురవుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌తో ఒకరు మృతి చెందినా అది డెంగ్యూ మృతికాదని అధికారులు బుకాయిస్తున్న పరిస్థితి నెలకొంది. పేద ప్రజలకు వైద్యం అందిన ద్రాక్షలా మారింది. డెంగ్యూ విషజ్వరాలతో ప్రజలు కుప్పకూలిపోతున్నారు. కుటుంబాలకు కుటుంబాలే జబ్బుపడి మూలుగుతున్నాయి. ప్రజా సంఘాల నాయకులు మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయినా జిల్లా వైద్యాధికారులు అంటూ ముట్టనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జనగామ జిల్లాలో డెంగ్యూ, విషజ్వరాలతో ప్రజలు విలవిలలాడు తున్నారు. ఇప్పటి వరకు అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం 147 డెంగ్యూ కేసులు నమోద య్యాయి. అలాగే సాధారణ జ్వరాల సంఖ్య అనేకం. అలాగే జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 5235 మందికి విషజ్వరాల బారినపడ్డారు. ఇవే కాకుండా ప్రైవేట్ ఆసుపత్రులలో రోజుకు పదుల సంఖ్యల్లో విషజ్వరాలు, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. ప్రభుత్వ ఆధీనంలోని టీహబ్‌లో వచ్చిన లెక్కలను మాత్రమే అధికారులు ప్రకటించారు. కానీ వాస్తవాన్ని పరిశీలిస్తే ప్రైవేట్ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకొని డెంగ్యూ సోకినవారి సంఖ్య దీనికి రెండింతలు అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రులన్ని రోగులతో నిండిపోయాయి. అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం జనగామ మున్సిపాలిటీ ,బచ్చన్నపేట,రఘునాథ్‌పల్లి మండలాల్లో అధికకేసులు నమోదైనట్లు తెలుస్తుంది.

విష జ్వరాలతో కుప్పకూలుతున్న కుటుంబాలు....

జిల్లాలో రోజురోజుకు విష జ్వరాలు పెరిగిపోతున్నాయి.జనగామ పట్టణం తోపాటుగ్రామాల్లో విషజ్వరాలతో కుటుంబాలకు కుటుంబాలే కుప్పకూలు తున్నాయి.ఒకరి తరువాత ఒకరు విష జ్వరాలతో మూలకు పడుతున్నారు. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాల పరిస్థితి చెప్పతరం లేదు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అంతంత వైద్యం అందగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక గ్రామంలోనే ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. రోజుల తరబడి విషజ్వరాలు తగ్గక ప్రజలఅవస్థలు పడుతున్నారు. డెంగ్యూ విషజ్వరాల విషయంలో అధికారులు చెబుతున్న సంఖ్య తప్పని ఆరోపిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 300కు పైగా డెంగ్యూ, 10వేలకు పైగా ప్రజలు విషజ్వరాల బారినపడిన పరిస్థితి ఉంది అని చెప్పవచ్చు.

ఆందోళన చెందుతున్న ప్రజలు...

జనగామ మున్సిపాలిటీ పరిధితో పాటు జిల్లాలోని పలు గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న విష జ్వరాలు డెంగ్యూ వ్యాధులతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒక కుటుంబంలో ఒకరి తర్వాత ఒకరు కుటుంబాలు విష జ్వరాల బారినపడడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కుబిక్కున వెల్లదీస్తున్నారు. లింగాలఘణపురం వడిచర్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో మూడు కుటుంబాలలో కుటుంబ సభ్యులందరికీ విష జ్వరాలు సోకి అవస్థలు పడుతున్నారు. ఇదే కాకుండా జిల్లా వ్యాప్తంగా చాలా కుటుంబాల పరిస్థితి ఇదేనని చెప్పవచ్చు.

మొద్దు నిద్రలో జిల్లా వైద్యశాఖ....

జిల్లాలో డెంగ్యూ విష జ్వరాలబారిన పడి ప్రజలు అవస్థలు పడుతున్నా వైద్యాధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.ఇప్పటివరకు గ్రామాల్లో, వార్డుల లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన పరిస్థితి లేదు. జిల్లాఅంతా జబ్బుపడ్డా తమకు సంబంధంలేనట్లుగా వైద్యులు వ్యవహరిస్తున్న తీరును పలువురు విమర్శిస్తున్నారు. మండల కేంద్రాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కన్నా గ్రామాల్లో ఆర్‌ఎంపీలనే ఆశ్రయిస్తున్న పరిస్థితి ఉంది. పిహెచ్‌సిలపై ప్రజలకు నమ్మకం పోయింది. ఆసుపత్రికి డాక్టరు ఎప్పుడు వస్తాడో రాడో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నర్మేట, బచ్చన్నపేట, పాలకుర్తి, లింగాలఘణపుర్, స్టేషన్‌ఘన్‌పూర్, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ తదితర ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో రోగులకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్ష...

ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో సరైన వైద్యం అందడం లేదని రోగులు ఆందోళన చెందుతున్నారు. వాటిపై నమ్మకం కోల్పోయిన ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల వైపు పరిగెడుతున్నారు. డబ్బులకన్నా తమ ప్రాణాలే మిన్న అనుకోని తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నామని వాపోతున్నారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎంసిఎచ్ ఆసుపత్రులకు మించి ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం పొందుతున్న వారి సంఖ్య అధికం అని చెప్పవచ్చు. జిల్లా కేంద్రంలోని లోటస్, అజంతా, మురళీకృష్ణ ప్రైవేట్ ఆస్పత్రులతోపాటు మరికొన్ని ఆస్పత్రులలో రోగుల సంఖ్య అధికంగా పెరిగింది అని చెప్పవచ్చు. ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో రోజుకు 500పైగా ఓపి ఉందంటే అతిశయోక్తి ఏమి కాదు అని చెప్పవచ్చు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రాణాలు రక్షించుకునేందుకు ప్రైవేట్ ఆసుపత్రులకు డబ్బులు ఖర్చుపెడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలి...

జిల్లాలో రబాలిన డెంగ్యూ విష జ్వరాలను దష్టిలో పెట్టుకొని జనగామ జిల్లాలో మెడికల్ ఎమర్జెన్సీని ప్రకటించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గత వారంరోజుల క్రితం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. రోజురోజుకు జిల్లాలో పెరుగుతున్న విష జ్వరాలు డెంగ్యూ రోగుల ను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పరిశీలనలో కలెక్టర్ వైద్యులపై ఆగ్రహం...

జిల్లాలో పెరుగుతున్న విష జరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆస్పత్రులను సందర్శించారు. ఈ క్రమంలో పాలకుర్తి ఆస్పత్రిలో విధులకు గైరాజైన డాక్టర్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అక్కడే ఉత్తర్వులను దారి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితి కనిపిస్తుంది.

ప్లేట్లు తగ్గాయట... ఆందోళనగా ఉంది : చిక్కుడు రమ్య, శివునిపల్లి, స్టేషన్ ఘన్పూర్ మండలం



రక్త కణాలు పూర్తిగా తగ్గిపోయాయని డాక్టర్లు చెప్పారు. డెంగ్యూ జ్వరం వచ్చింది అని డాక్టర్లు నిర్ధారణ చేశారు. భయం భయంగా ఉంది. ఆస్పత్రికి వచ్చి ఐదు రోజులు గడిచిపోయాయి. ఇంకా జ్వరం తగ్గలేదు ప్లేట్లెట్ల సంఖ్య పెరగలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంతంత మాత్రంగానే అందుతుంది. ఇంకా మెరుగైన వైద్యం అందిస్తే బాగుంటుంది.

జిల్లాలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాలి : సింగారపు రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



జిల్లాలో డెంగ్యూ, విష జ్వరాల బారిన పడ్డ వారి సంఖ్య అధికమయ్యాయి. వారికి ప్రభుత్వం వైద్యం అంతంత మాత్రమే అందుతుంది. జిల్లా వైద్య శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. ఎంబిబిఎస్ డాక్టర్ల కన్నా గ్రామాల్లో ఉన్న ఆర్.ఎం.పి డాక్టర్లే బెటర్ అనే అభిప్రాయంలో ప్రజలు ఉన్నారు. జిల్లాలో వెంటనే మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించి మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలి. గ్రామాలలో పట్టణ కేంద్రంలోని వార్డులలో విరివిగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించాలి.

వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం : డాక్టర్ డి. రవీందర్, జిల్లా వైద్యాధికారి

జిల్లాలో ప్రభలిన వైరల్ ఫీవర్ లను దష్టిలో పెట్టుకొని వారికి వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం. ఫీల్డ్ స్థాయిలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు సర్వేలు నిర్వహిస్తూ వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

సమాజాభివృద్ధిలో ఆచార్యుల పాత్ర కీలకం





- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా
- ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమాజాభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధ్యక్షతన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ పగిడిపాటి సుధ, డీఈఓ రాము, కర్నల్ నరేందర్ రెడ్డి, గంటా రవీందర్, డీపీఓ స్వరూప, డీఆర్డీప వసంత, డీఏఓ రామారావునాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం స్ఫూర్తిపొందడానికి ఎంతగానో దోహదడుతుందన్నారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలు, ఆలోచనలను ఆచరణాత్మకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మొదటి గురువులని, ఉపాధ్యాయులు స్ఫూర్తి ప్రధాతగా, ప్రతీ తరగతిలోని విద్యార్థి ఉపాధ్యాయులకు సవాలు అని, అనేక విప్లవాలకు మూల పురుషుడు టీచర్ అని, ఈ విద్యా విప్లవంలో అందరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థిని బాగుచేసే బాధ్యత ఉపాధ్యాయుల మీదనే ఉందని, ప్రతీ పాఠశాలకు ఉపాధ్యాయులు వెన్నెముకలాంటివారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డా. సర్వేపల్లి రాధాకష్ణన్ ను స్మరించుకుంటూ అందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బడిబాట కార్యక్రమం నిర్వహించి, వివిధ కారణాలతో బడి మానేసిన విద్యార్థులను గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపి, ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు మరింతగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే నవంబర్ లో జరిగే నేషనల్ అచీవ్మెంట్ సర్వేపరీక్షలో ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధత చేయాలని, వచ్చే పది ఫలితాల్లో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యా బోధన అనేది సవాలుతో కూడుకున్నదని, సహనం, ఓర్పు, సమయస్ఫూర్తి కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థిని పరి పరి విధాలుగా ఉన్నత విలువలతో చదివించాలని, వారు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా పాటు పడాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 75 మంది సేవలను గుర్తించి, ఇందులో భాగంగా స్కూల్ అసిస్టెంట్ లు 28, ఎస్జీటీలు 30మందితో పాటు కస్తూర్బా, జ్యోతిభాపూలే, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులను 18 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయగా, వారందరినీ కండువాలతో సత్కరించి, మెమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫ్యూచర్ ఓటర్స్ పై స్కిట్ పోటీల్లో పాల్గొని, ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు రూ. 10వేలు, రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం కేజీబీవీ, జెడ్పీహెచ్‌ఎస్ లింగాలఘణపురం, జనగామ విద్యార్థుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. అలాగే కేజీబీవీ దేవరుప్పుల, రఘునాథపల్లి విద్యార్థుల స్కిట్‌లు చాలాఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనల తరువాత ఉత్తమఉపా ధ్యాయులుగా పురస్కారాలు పొందిన కొందరు ఉపాధ్యాయులు తమ అభిప్రా యాలను వ్యక్తంచేస్తూ ఈ అవార్డు మరింతగా బాధ్యతను పెంచిందన్నారు. విద్యా ర్థుల ఉన్నత భవితకు కృషిచేస్తూ జిల్లాను అగ్రస్థానంలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం



నవతెలంగాణ-పాలకుర్తి

అంగన్వాడి కేంద్రాల్లోనే విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టి కాహారం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు దూలమ్మ, తహేరా బేగంలు అన్నారు. పోషక మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని శాతాపురం, పెద్ద తండా (బి), పెద్దతండా (కె), పాలకుర్తి, తొర్రూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకవారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు దూలమ్మ, తహేరాబేగంలు మాట్లాడుతూ పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అంగన్వాడీకేంద్రాల్లో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యక ర్తలు బజ్జూరి వీరమని, ఏలూరి కవిత, శాతాపురం హెచ్‌ఎం స్వప్న, కోమల, శ్రావణి, స్వర్ణలత, శోభ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ తోడ్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి

పేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్టు అండగా నిలుస్తూ తోడ్పాటు అందిస్తుందని ట్రస్ట్‌చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ఎండి.నసీమ గత మూడు రోజుల క్రితం ప్రమాదంలో మృతి చెందడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిదిరాల శ్రీనివాస్ సహకారంతో గురువారం 25 కిలోల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ పదలో ఉన్న పేదలకు అమ్మ చారి టబుల్ ట్రస్టు ఆర్థికంగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జిడి.హరీష్, ట్రస్ట్ ప్రతినిధులు కుమారస్వామి, సుధాకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం సెప్టెంబర్ 06, 2024 www.navatelangana.com

మళ్ళీ నీచ రాజకీయాలకు తెరలేపిన బీఆర్ఎస్

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం:

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్ట నివారణ చర్యల్లో పూర్తి స్థాయిలో పాల్గొంటున్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్‌పై యువజన కాంగ్రెస్ నాయకులు తాడబోయిన ప్రభాకర్‌యాదవ్, కందుకూరి ప్రదీప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. వరదల గురించి స్పందించని ప్రతిపక్ష నేత, అమెరికాలో ఎంజాయ్ చేస్తున్న కేటీఆర్‌కు, ఇంతటి వరదల్లో కూడా నిత్యం జనాల మధ్యనే ఉంటున్న పొంగులేటి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మంత్రి గా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ మొన్న పాలేరు నియోజకవర్గంలో వరదల్లో కొట్టుకపోయి మరణించిన మైనారిటీ దంపతుల ఇద్దరి కుమారుల భాద్యతలు పూర్తిగా తాను తీసుకున్న వ్యక్తి పొంగులేటి అని తెలిపారు. వరదల్లో కొట్టుకుపోయి మరణించిన యువ శాస్త్రవేత్త నునావత్ అశ్విని కుటుంబాన్ని పరామర్శించిన పాపనా పోలేదన్నారు. వరద సహాయక చర్యల్లో నిరంతరం పాల్గొంటుంటే వారికి సహకరించక వారి పై అసభ్య పదజాలంతో విమర్శించడం బిఆర్ఎస్ నాయకులకు తగదని హితవు పలికారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిలను పూజించాలి

.వార్డు ఆఫీసర్ల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ- తొర్రూరు



పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై పురపాలక సంఘం కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వార్డ్ ఆఫీసర్లకు తగు సూచనలు చేశారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల దగ్గర ఎప్పటికప్పుడు వార్డ్ ఆఫీసర్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. కమిటీ నిర్వాహకులు, మున్సిపల్ పాలకవర్గం, పోలీసు, విద్యుత్ అధికారులు సూచించే జాగ్రత్తలు తప్పక పాటించాలని, మండపాల సభ్యులందరు అధికారులకు సహకరించాలని కోరారు. పట్టణంలో వినాయక నిమజ్జనం దాదాపు మూడు రోజులు నిర్వహించే అవకాశం ఉన్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నిర్వాహకులు అందరూ మున్సిపల్, పోలీస్ శాఖల వారు సూచించిన మార్గాల ద్వారానే గణపతులను చెరువులలో నిమజ్జనం చేయాలని సూచించారు. పట్టణాన్ని ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల నిఘా ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, పట్టణంలో ఈసారి దాదాపు 250 గణపతులను నెలకొల్పనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోటయ్య డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వివిధ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారాన్ని రైతాంగానికి ఇవ్వాలని, ఎకరానికి రూ.20 వేలు రూపాయలు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మలేడి కోటయ్య డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో బలపాల గ్రామంలోని పాడైపోయిన పత్తి, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైందని, ముఖ్యంగా మండలంలో పత్తి, మిరప, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. , ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి కనీసం ఎకరానికి రూ.20 వేలు 20000 అయినా నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న, నాయకులు పిట్టల దర్గయ్య, పిట్టల మోహన్‌రావు, ఎలగం సత్యనారాయణ, చిన్నబోయిన దర్గయ్య, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ డివిజన్‌లో విద్యుత్ శాఖకు రూ.కోటి నష్టం

కార్పొరేషన్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ కెన్ గుట్ట

నవతెలంగాణ- మరిపెడ



భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్‌లో విద్యుత్తు శాఖకి తీవ్ర నష్టం వాటిల్లినట్టు కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ (నోడల్ అధికారి) కేఎస్ గుట్ట గురువారం వెల్లడించారు. ఈభారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మహబూబాద్ జిల్లాలోనే అత్యధికంగా విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ పరిధిలోని మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి, బీచ్ రాజు పల్లి, సీతారాం తండా తో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పోల్స్, విరిగిన ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు, డిటిఆర్‌లు వరదలకు దెబ్బతిన్నాయన్నారు. తొర్రూర్ డివిజన్ పరిధిలో మొత్తం 33కేవీ 38స్తంభాలు, 11కేవీ 366 స్తంభాలు, విరిగిపోయన్నారు.11మీటర్ల స్తంభాలు 400 స్తంభాలు రవాణా కావలిసిందన్నారు. 107 ట్రాన్స్‌ఫార్మర్‌లు వరదల్లో మునిగిపోయాయని, స్తంభాలు, సుమారు రూ.కోటి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ఆయన వెంట తొర్రూర్ డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్, మరిపెడ ఏ ఈ పావని సిబ్బంది ఉన్నారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఇన్‌ఛార్జ్ డీఎంహెచ్‌వో మురళీధర్

నవతెలంగాణ-తొర్రూరు



సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని తొర్రూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో జిల్లా ఇన్‌ఛార్జ్ డీఎంహెచ్‌వో డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని 7వవార్డులోని జంగాల బజార్‌లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలుతు న్నాయని, డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ తరపున అప్రమత్తంగా ఉండి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అభయ హంతకులను కఠినంగా శిక్షించాలి

పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ..

నవతెలంగాణ-బయ్యారం:



కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం జరిపి అతి కిరాతకంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వెంకట్రాంపురంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీవోడబ్ల్యూ మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన జరిగిన సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో మానవ మృగాలు జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం జరిపి అతి కిరాతకంగా హత్య చేసిన దుండగులను నేటికి కూడా అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. అభయను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ సాయమ్మ, సెగ్గం సమ్మక్క, రావుల వెంకటమ్మ, కొక్కు లక్ష్మి, కమటం వినోద, పోష బోయిన అనసూర్య, సింగు విజయ, నాగిరెడ్డి అమ్మక్క, కన్నెబోయిన సుజాత, లత, సింగ్ ఉపేంద్ర, మంగమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెద్దవంగర:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని శంకర్ తండాలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేపట్టి, మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వ తో దోమలు వృద్ధి చెంది, అనేక వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం బూబ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర వెంకన్న, ఆశా కార్యకర్త పుష్పలు పాల్గొన్నారు.

చెరువుగండ్లు పూడ్చేందుకు ప్రణాళికలు



ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో గండ్లు పడి తెగిన చెరువు కట్టల మరమ్మత్తులకు తక్షణం నివేదిక రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశించారు గురువారం మహబూబాబాద్ మండలం అయోధ్య, పుడుపుగాల్ గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు వర్షం నీటి ప్రవాహానికి అయోధ్య చెరువు కట్ట తెగిపోవడంతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని చెరువు కట్ట తెగి నీరు ఉధృతంగా ప్రవహించడంతో తాళ్లపూసలపెల్లి వద్ద ఉన్నటువంటి రైల్వే ట్రాక్ పూర్తిగా తెగిపోయింది. నష్టపోయిన రైతులను ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు అధైర్యపడవద్దని నష్టపోయిన రైతుకు ప్రతి ఎకరానికి రూ.10,000 చొప్పున అందిస్తామన్నారు అలాగే నీటి వరద ప్రవాహంలో నేలమట్టమైనటువంటి కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు . ఇళ్లలోని నీరు చేరి నిత్యావసర సరుకులు బియ్యం గాని బట్టలు గాని వివిధ సామాగ్రి పూర్తిస్థాయిలో కొట్టుకుపోవడంతో అలాంటి వారిని ఆదుకునే విధంగా తక్షణమే చర్యలు చేపట్టామన్నారు. అనంతరం గ్రామస్తులు చెరువుకు ఆనుకొని ఉన్నటువంటి ఇల్లులు వరద ఉప్పొంగినప్పుడల్లా నీటి ప్రవాహానికి చిన్నాభిన్నమవు అవుతున్నాయని వాగు వాలు పక్కన గుండా ఎత్తైన కట్టను నిర్మిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తక్షణమే ఈ యొక్క చెరువు కట్ట ఎత్తును నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవించారు, సంబంధిత డీఇ లకు ఏఈలకు ఫోన్ చేసి ఆదేశించారు వాటి యొక్క మరమ్మత్తులను చేపట్టి తోరత గతిలో పూర్తి చేయాలన్నారు

బాధిత రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

వరద బాధితుల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని పంట నష్టపోయిన ఎకరానికి రూ.10 వేలు ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు.

మహబూబాబాద్ మండల లోని పర్వతగిరి, సొమ్ల గ్రామాలలో గ్రామ ప్రజలతో కలిసి వరద ప్రవాహానికి పూర్తిగా నష్టపోయినటువంటి బాధిత కుటుంబాలను పరామర్శించి పక్కనే ఉన్నటువంటి చెరువు కట్టలను నీటి ప్రవాహాన్ని సందర్శించారు.

పాఠశాలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తాం ..

ఎల్లంపేట హైస్కూల్ పరిశీలించిన

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ



ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఎల్లంపేటలోని పెద్ద చెరువు ఉప్పొంగి ఎల్లంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ముంచెత్తడం వల్ల నష్టం జరిగిందని పాఠశాలకు కావాల్సిన తక్షణ సౌకర్యాలను కల్పిస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రానాయక్ అన్నారు. గురువారం ఎల్లంపేట పాఠశాలను ఆయన సందర్శించి అన్నిటిని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను. పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ముంపులో పాఠశాలలో ఉన్నటువంటి అన్ని అడ్మినిస్ట్రేషన్ రికార్డ్స్ అలాగే ఐఎఫ్‌బీ ప్యానల్స్ యూపీఎస్ బ్యాటరీస్, కంప్యూటర్ ప్రింటర్ అన్ని రకాల ఎలక్ట్రానిక్ ఐటమ్స్ చెడిపోవడం జరిగిందని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి వివరించారు. విద్యార్థినివిద్యార్థుల యొక్క పుస్తకాలు నోట్ బుక్స్ పాడైపోవడం జరిగింది. పాఠశాల తక్షణ నిర్వహణ కోసం కావలసినటువంటి కనీస సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఎల్లంపేట పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు నవీన్ వెంకటేష్ , రమేష్, గండి వీరభద్రం, తదితరులు ఉన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్‌తో బాధపడుతున్న ప్రజలను కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ వలీహైమద్‌కు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ, చికెన్ టైఫాయిడ్ మలేరియా వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికి అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రతి గ్రామంలో వందలాదిమంది వ్యాధులకు గురయ్యారని, జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజలకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గణేష్ జిల్లా నాయకులు గొడిశాల వెంకన్న బల్లెం మల్లయ్యలు పాల్గొన్నారు.

ఖాళీల భర్తీలో జిల్లా ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలి

సంక్షేమాధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్, డోర్నకల్ తొర్రూర్ లో ఉన్నటువంటి మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పలు సబ్జెక్టులకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక నాన్ టీచింగ్ పోస్టుల భర్తీలో మహబూబాబాద్ జిల్లా స్థానిక ముస్లిం మైనారిటీ అభ్యర్థులకు మొదటి స్థానం కల్పిస్తూ అత్యధిక ప్రాధాన్యతతో ఖాళీలను వెంటనే భర్తీ చేసి అభ్యర్థులకు నియామక పత్రాలను ఎటువంటి జాప్యం లేకుండా, భేషరతుగా అందజేయాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాస్ రావును గురువారం జిల్లాలోని పలు ముస్లిం కమిటీ అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థ బాధ్యులతో పాటు వివిధ కమిటీల సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం వినతి పత్రాన్ని అందజేసినారు. స్పందించిన జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాస రావు టీచింగ్, నాన్ టీచింగ్ ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలో జిల్లాకు చెందిన ముస్లిం మైనారిటీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సమచిత స్థానాన్ని కల్పించి నియామక పత్రాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఇస్లాహే మాషిరా ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్, కో-ఆప్షన్ నెంబర్ ఇస్మాయిల్ నాయక్, ఎంపీజే అధ్యక్షులు ఇబ్రహీం, ముస్లిం హక్కుల సంఘం అధ్యక్షులు నదీమ్ ఖాన్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సభ్యులు అసద్ అలీ ఖాన్, జాకీర్ జమీల్, నజీర్, బాబు, ఇన్నా, ఫెరోస్, ఫయాజ్, ఇమ్రాన్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

అందరు ధైర్యంగా ఉండాలి: ఎస్పీ

ఉల్లేపల్లిలో బాధితులకు నిత్యవసరాల అందజేత

నవతెలంగాణ -మరిపెడ



వరద బాధితులు క్లిష్ట సమయంలో మనో నిబ్బరం అవసరమని, విపత్కర సమయంలో చాక చక్యంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి అభినందనలని జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్‌కేకన్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని ముంపునకు గురైన ఉల్లేపల్లి గ్రామంలో బాధిత 125 కుటుంబాలకు మరిపెడ పోలీస్ శాఖ తరపున కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డితో కలిసి నిత్యవసరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి విపత్కర సమయంలో అందరూ ధైర్యంగా ఉండాలని, ఆపద సమయల్లో పోలీసు శాఖ ఎల్లప్పుడు ప్రజలకు రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. బాధితులను ఆదుకోవటంలో పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని మరిపెడ సీఐ రాజ్ కుమార్, ఎస్‌హెచ్‌వో బొలగాని సతీష్, ఎస్ఐ సంతోష్ సీరోల్ ఎస్ఐ నగేష్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉల్లేపల్లి మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు మద్దోజు వెంకన్న, మాలోత్ బీకు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మోర వెంకన్న, మోర వీరన్న తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

నవతెలంగాణ-గూడూరు

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారులు ఏడిఏ శ్రీనివాస్‌రావు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మలలు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీజనల్ వ్యాధులపై, తాగునీటి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు గ్రామాల్లోని పలు వీధుల్లో పారిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు తదుపరి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని పరిశీలించారు. తదుపరి గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డీఎల్‌పీవో, కనకదుర్గ, తహసిల్దార్ కోమల, ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, వివిధ గ్రామాల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



పంటలకు నష్టపరిహారం పెంచాలని అందోళన: ఏఐకేఎంఎస్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గార్ల:



:ప్రభుత్వం నిర్ణయించిన పంటల నష్టపరిహారం రైతులకు ఏ మాత్రం సరిపోదని, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జడ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో భారీగా కురిసిన వర్షాల వలన మిర్చి, పెసర, ప్రత్తి, వరి, మొక్కజొన్న పంటలు నాశనమయ్యాయని, పొలాలలో, చెలకలలో, బావులలో ఇసుక మేటలు వేశాయని, ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారం రైతులు వేసిన పంటలకు 10 శాతం ఖర్చులకు కూడా సరిపోవని చెప్పారు. వ్యవసాయ,రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటి తహశీల్దారు సుధాకర్ కు అందించారు. ఈ ధర్నాలో మాజీ సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు జి.మల్లేష్, గౌని భద్రయ్య, ఐ.రవి, ఎం.రంగారావు, మైబెల్లి, శ్రీరాములు, సక్రు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ- మహబూబాబాద్



మహబూబాబాద్‌లోని మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య(ఐఎఫ్‌టీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యలు అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని గాంధీ పార్క్‌లో మున్సిపల్ కార్మికులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతినెల ఐదో వతేదీన వరకు వేతనాలు విధిగా ఇవ్వాలని, పని భారం పెరిగినందున ప్రతి వార్డులో ఐదు నుండి ఆరుగురు వరకు సిబ్బందిని కేటాయించాలని అన్నారు. సుమారు 30 మంది వరకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వలేదని, వారికి వెంటనే ఇవ్వాలన్నారు. మేడే కానుకగా గత ప్రభుత్వం పెంచిన రూ.1000 ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, మున్సిపాలిటీ కార్మికులందరిని పర్మినెంట్ చేసి వారికి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యాకయ్య, రాములు, వెంకన్న, శ్రీను, బాలు, మహేందర్, సుజాత, అచ్చమ్మ లక్ష్మి,వెంకటమ్మలు తదితరులు పాల్గొన్నారు

రేషన్ షాపులపై టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు..

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండల కేంద్రంలోని పలు రేషన్ షాపులపై గురువారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బానోతు రాజు, ఎన్నమల్ల భారతి, గబ్బటి సురేష్, పలు రేషన్ డీలర్ల షాపులలో తనిఖీలు చేసి రేషన్ బియ్యం నాణ్యతను, బియ్యం బస్తాలను రవాణా చేసిన రైస్ మిల్లర్ల లేబుల్స్, బియ్యంలో క్రిమి కీటకాల కలుషితాన్ని పరిశీలించి బియ్యం శాంపిల్స్ సేకరించి క్వాలిటీ చెకింగ్ కోసం తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డిస్ట్రిక్ మేనేజర్ కృష్ణవేణి, టాస్క్ ఫోర్స్ అధికారి సాయి చంద్ర, ప్రసాద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



భారీ వర్షాల మూలంగా ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా దెబ్బతి న్నాయని జిల్లా వ్యాప్తంగా శిథి లా వస్థలో ఉన్న పాఠశాల భవనాలు కూల్చివేసి, కొత్త భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని పెరసబండతండా,ఈదులపుసపల్లి పాఠశాలలను సందర్శించి, ఈదులపుసపల్లి పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. జిల్లాలో తీవ్ర వర్షాల వలన చాలా పాఠశాలు నీట మునిగాయన్నారు..అలాగే ఇప్పటికీ కూడా చాలా పాఠశాలలో నీరు చేరి విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేదన్నారు. ఈదులపుసపల్లి పాఠశాలకు ప్రవారీ గోడ లేకపోవడం వలన ఈ మధ్య కాలంలోనే దొంగతనం జరిగిందన్నారు. పెరసబండతండా పాఠశాల ఎప్పుడూ కూలుతుందో తెలియక బిక్కు బిక్కు మంటూ చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.తక్షణమే జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,శిథిలావస్థలో ఉన్న భవనాలు కూల్చి, కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్, రాకేష్, మహేష్, వినయ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేరిన బెజ్జంకి రమేష్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బెజ్జంకి రమేష్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం చేరారు. గ్రామంలో గతంలోబీఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసిన రమేష్ గత రెండు నెలల క్రితం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు .మళ్లీ తిరిగి సొంతగూటికి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ-పెద్దవంగర:

వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వినాయక ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద పార్టీలకు సంబంధించిన జెండాలు, డీజే లకు అనుమతి లేదన్నారు. మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.

నష్టపోయిన పంటలను పరిశీలించిన నాయకులు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను గురువారం సిపిఎం నాయకులు చిలకల కొమురయ్య, ఎం సిపిఐ(యు) నాయకులు పెద్ద తిరుపతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలతో పత్తి పంటలో నీరు జాలువారి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, పత్తి పంట ఎర్రబడి ఎదుగుదల తగ్గిందని, వరి పొలాలు నీట మునిగాయని అన్నారు. అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆదర్శం సుదర్శన్



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు పాఠశాలలో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ పిల్లలకు నిజజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రత్యక్ష బోధనను చేస్తూ ఇతర ఉపాధ్యాయులకు మార్గదర్శిగా నిలుస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా పిల్లలతో మమేకమై పిల్లల్లాగానే ఉంటూ వారి అభిప్రాయాలను తెలుసుకొని నడుచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షులు వాంకే రాజు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ. రవి, అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న వీ. రఘు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారం అందుకున్నారు. వీరిని తోటి ఉపాధ్యాయులు చంద్రయ్య, భాస్కరరావు, రవి, ఉమాదేవి, సారంగపాణి, వసంతలత, అక్బర్, వంశీ, శ్రీలత, సుధారాణి, జ్యోతి, పద్మజలు పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు.

నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వాడాలి

ఆర్బిట్ ఇ -టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిజ్ఞ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఇ- టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాల గురించి విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హారికరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పెట్టి పూజించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న వినాయక ఉత్సవాలలో భాగంగా రంగుల రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలు ప్రతిష్టిస్తే పర్యావరణాన్ని, భూమిని,నీటిని కలుషితం చేస్తున్నాయని, దీని వల్ల భావితరాల వారికి హాని కలుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 620 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు తన చుట్టుపక్కల వారు కూడా మట్టి వినాయక విగ్రహాలు పెట్టుకొని పూజించాలని తెలుపుతూ ఉత్తరాలు రాశారని, కాలుష్య రహిత వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని లేఖల ద్వారా విద్యార్థులు కోరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మధుకర్, కళ్యాణి,సారంగపాణి, వహీదా బేగం,అన్వేష్,షర్మిల, ఎండి.షఫీ,వెంకటేష్, రంజిత్,వినయ్ కుమార్, రాహుల్,ఇంద్రాణి,రాజ్ కుమార్,రూపా దేవి, శ్రీకాంత్,కష్ణవేణి,శ్వేతా రెడ్డి,ప్రశాంత్,శ్వేత, ప్రవళిక,నవీన్,శ్రీనివాస్, రజిత,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగు మందు పిచికారీలో పిపిఈ కిట్లు ధరించాలి

నవతెలంగాణ-శాయంపేట

రైతులందరూ పంట క్షేత్రాలలో పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో పిపిఈ కిట్లను ధరించి, తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదాల సంఘం క్షేత్ర సిబ్బంది పల్నాటి రాంబాబు అన్నారు. మండలంలోని ఆరెపల్లిలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న హెచ్ అండ్ ఎం ప్రాజెక్టులో భాగంగా గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు గుండారపు. బుచ్చిరెడ్డి, గుండారపు మహేందర్ రెడ్డి, వడాల ఆగిరెడ్డి, లక్ష్మారెడ్డి, చెరుకు గోపాల్రెడ్డి, దామెరకొండ నర్సింహా స్వామి, ఏడ్దే నాగేశ్వర్ రావు, రాజేందర్ పాల్గొన్నారు.

రామ్‌నివాస్ స్వీట్ షాప్‌ను ప్రారంభించిన నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండ లస్కర్ బజార్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ నీవాస్ స్వీట్ షాప్ ను గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, ఉపాధ్యాయు మహేష్, రమేష్, రఘు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

శివ బాలాజీ వైన్స్‌లో చోరీ



నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ శివ బాలాజీ వైన్స్‌లో చోరీ జరిగిన సంఘటన చోటు బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గురువారం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మండల కేంద్రంలోని శివ బాలాజీ వైన్స్‌లో చొరబడి రూ.30 వేల నగదు, 2 రాయల్ స్టాగ్ ఆఫ్ బాటిల్స్, ఆరు బీర్ బాటిల్స్ దొంగిలించారని వైన్స్ యజమాని శ్యాంసుందర్‌రెడ్డి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నామన్నామని పోలీసులు తెలిపారు.

పోషన్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పోష్టికా హార లోపం తగ్గించేందుకు అంగ న్వాడీలో అందించే పోషక అభియాన్ దోహదపడుతుందని అంగన్‌వాడీ టీచర్ మునిగెల రాణి అన్నారు. గురువారం పోషణ అభియాన్‌లో భాగంగా మండల కేంద్రంలో అంగన్ వాడీ - 6 కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర అన్నారు... గురువారం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో ఎడ్యుకేషన్) లో విద్యార్థుల్లో స్నేహపూరిత వాతావరణం పెంపొందించడానికి ఫ్రెషర్స్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్యమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ధర్మేంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎ గోపాల్ హాజరై, ప్రిన్సిపల్ ఎస్ ధర్మేంద్ర, అధ్యాపకులతో కలిసి సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక,ఆర్థిక, రాజకీయ పరమైన అంశాల పట్ల అవగాహన,పెద్దల పట్ల గౌరవం కలిగి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల అధ్యాపకులు శ్రీధర్, కవిత, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అజారా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి

మహిళా మృతిని నిరసిస్తూ ఆసుపత్రి ముందు ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతికి కారణమైన అజార హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ- ములుగు రోడ్డు లోని అజార హాస్పిటల్ లో మహిళా మృతికి కారణమైన అజర యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడా హాస్పిటల్ కి వచ్చే రోగులను దోచుకోవడమే హాస్పిటల్ లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజల ప్రాణాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ దోచుకుంటున్నారని విమర్శించారు. శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలకల రమ సోమవారం హాస్పటల్లో చేరినప్పటికీ గురువారం ఉదయం అనారోగ్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నా హాస్పిటల్‌లో వైద్యులు పట్టించుకోకపోవడంతో వల్లే మృతి చెందిందన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు కోల్పోయిందని తిరుపతి ఆరోపించారు. గతంలో అనేక సంఘటనలు ఇలాంటివి జరిగినా ప్రభుత్వం, జిల్లా వైద్యాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని, హాస్పటల్ యాజమాన్యానికి మనుషుల ప్రాణాలు అంటే లెక్కలేకుండా పోయిందని, వైద్యం పేరుతో కనీస నిబంధనలు పాటించకుండా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్న అజార హస్పటల్ పై చర్యలు తీసుకుని, మహిళా మృతి పై విచారణ చేపట్టి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి నాయకులు రాజేందర్, కుమార్ ,రాజేష్, మహేష్, ప్రశాంత్, ప్రవీన్, ప్రజా సంఘాల నాయకులు చిలుకల కొమరయ్య, బంధువులు పాల్గొన్నారు.

గందరగోళానికి గురి చేస్తున్న వారిని నమ్మవద్దు

నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగ జీవితంలో కానీ,సామాజిక భాద్యతలో గానీ ఏ రకంగాను తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీకి సరి పోనీ స్వయం ప్రకటిత జేఏసీ సంఘాలు కొన్ని టీజీఇ జేఏసీకి పోటీగా పని చేస్తున్నట్టు నటిస్తూ ఉద్యోగులను తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఉద్యోగ సంఘాల చరిత్రలోనే నూతన ఒరవడిని సష్టించిన టీఎన్జీవో, టీజీవో సంఘాల నేతత్వంలోనీ తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ లో అన్ని ప్రముఖ క్రియాశీల ఉద్యోగ సంఘాలు భాగస్వామ్యంగా ఉన్నాయి.పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు సభ్యత్వం కలిగి ఉన్న సంఘాలు టీజీఇజేఏసీ లోనే ఉన్నాయి. ప్రజల సంక్షేమములోనే మనఉద్యోగుల క్షేమం, భవిష్యత్ ఉందని,ప్రజలే మనను పోషిస్తున్నారని వారు ఇప్పుడు విపత్తులో ఉన్నారని వారిని వీలైనన్ని రూపాలలో ఆదుకోవడమే ఉద్యోగుల తక్షణ కర్తవ్యమని భావించి సహకారాన్ని అందించి క్షేత్ర స్థాయిలో పని చేయండి అని పిలుపు ఇచ్చిన తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీకి అభినందనలు తెలుపుతున్నాం. తెలంగాణ ఎంప్లాయ్ జేఏసీ మీద చేస్తున్న విష ప్రచారాన్ని హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని వీరి అసత్య ప్రకటనలను ఉద్యోగులు ఎవరు నమ్మవద్దని ఆకుల రాజేందర్ పేర్కొన్నారు.

ముగిసిన ఏసోబు అంత్యక్రియలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మావోయిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కేంద్ర కమిటీ సభ్యులు కేంద్ర మిలిటరీ ఇంచార్జ్, మహారాష్ట్ర చత్తీస్గడ్ బార్డర్ ఇంచార్జ్ మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ రణదేవ్ దాదా బీజాపూర్ దంతేవాడ మధ్య జరిగిన భీకర ఎన్‌కౌంటర్లో మృతిచెందగా గురువారం ఉదయం ఏసోబు మృతదేహం కాజీపేట మండలం టేకులగూడెం స్వగ్రామానికి చేరుకుంది, దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకొని ప్రజలు శోకసంద్రంలో మునిగారు. దాదాపు 40 ఏళ్ల పాటు అరణ్యంలో ఉంటూ అంచలంచలుగా ఎదిగిన ఏసోబు మృతి చాలా బాధాకరమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏసోబు అంతక్రియలు నిర్వహించారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని భీమదేవరపల్లి సిడిపిఓ స్వరూప అన్నారు. మండలంలోని మాణిక్య పూర్ అంగన్వాడి సెంటర్లో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజన్ల వారీగా చిన్నారులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, సూపర్వైజర్ సుశీల, కార్యదర్శి శైలజ, పిహెచ్ఎస్ వాణి, ప్రధానోపాధ్యాయులు శంకర్, రాజేందర్, ఏఎన్ఎం రప, తన్నిసా బేగం, అంగన్వాడి టీచర్లు నిర్మల, రాజమణి, కళావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

నవ తెలంగాణ-దామెర

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ ల అనుమతి పొందాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశము నిమజ్జనం తేదీ ప్రదేశము మొదలైన సమాచారంతో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి సమాచారంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం పరిశీలించి పోలీసులు అనుమతి ని జారీ చేస్తారని తెలిపారు. మండపం ఏర్పాటులో సంబంధిత స్థల యజమానితో అనుమతి తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. మండపాలకు విద్యుత్ శాఖ వారి అనుమతి కరెంట్ కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. నాణ్యత గల వైర్లను ఉపయోగించుకోవాలని అన్నారు వద్దులకు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యం వచ్చే స్పీకర్లను వినియోగించుకోవాలని రాత్రి 10 గంటల వరకే స్పీకర్లను వినియోగించాలని అన్నారు. మండపాలలో డీజే లను వినియోగించ రాదని అన్నారు.

నాణ్యత గల షెడ్డు నిర్మాణం చేసుకోవాలని మండపంలో 24 గంటలు ఒక వాలంటైరు ఉండేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని భక్తులు సందర్శనకు అనుగుణంగా ఏర్పాటు మండపం చేసుకోవాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అసభ్యకరమైన నత్యాలకు అనుమతి లేదని అన్నారు. విధిగా ఒక పాయింట్ పుస్తకము ఏర్పాటు చేసుకొని పోలీసులు వచ్చినప్పుడు సంతకం చేస్తారని అన్నారు. అత్యవసర సమయంలో డయల్100 కు గాని స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని అన్నారు.

విద్యార్థులకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే















నవతెలంగాణ-వేలేరు

మండలంలోని వివిద ప్రభుత్వ పాటశాలల్లో ఆయాపాటశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వేలేరులోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం లీలాబాయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను అలరించారు. విద్యార్థులు గ్రీటింగ్ కార్డ్సుతయారు చేసి ఆ గ్రీటింగ్ కార్డ్స్ తో ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, విజయ, మాధవి, సుజాత, ఎర్త్ ఫౌండషన్ విద్యావాలంటీర్స్ ఎండి అర్సియా, బొల్లం జ్యోతి, సిఆర్పిలు మొగిలిచర్ల శ్రీనివాస్, రాజకుమార్, స్వీపర్ లావణ్య, మధ్యాహ్నబోజన కార్మికులు రాణి, రమా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండలంలో అన్నిప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలలో మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినం సందర్భంగా, ఉపాధ్యాయుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ ఆధ్వర్యంలో, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరిని పూల మాలలు, శాలు వాలతో ఘనంగా సన్మానించారు.

శాయంపేట : విద్యార్థులకు దేశానిర్దేశం చేయడమే కాక, వారి భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని సి ఎస్ ఐ క్రైస్తవ మందిరం పాస్టర్ డి. అనిల్‌కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట సిఎస్ఐ క్రైస్తవ మందిరంలో, మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గుర్తుంచుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల శ్రేయస్సు కోసం, వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి, గొప్పతనాన్నికీర్తించారు.

ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ప్రవళిక, రెవరెండ్ బి. ప్రకాశం, సంఘ పెద్దలు బి. పౌల్, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో....

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ జయంతి ని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా రాధాకష్ణ చిత్రపటానికి పూలమాల వేసి, విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో సన్మానం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ పూలమాల, శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పద్మ ఉపాధ్యాయులు శివకుమార్, రాజేందర్, సందీప్, వెంకట్, స్వాతి, నాగలత, ప్రసూన, జయ, మాధవి, మౌనిక, సంధ్య, సౌమ్య, విద్య, జోష్ణ పాల్గొన్నారు.

సుబేదారి : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం డాక్టర్. సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య. సుంకరి జ్యోతి సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ గొప్ప మానవతావాది అని, గొప్ప పరిపాలకుడు అని, గొప్ప అధ్యాపకుడని, రాధాకష్ణ నేటి తరానికి ఎంతో ఆదర్శవంతుడని అధ్యాపక వత్తి సమాజంలో గౌరవప్రదంగా ఉంటుందని అందుకే ఉపాధ్యాయ దినోత్సవాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి రోజు జరుపుకోవడం ఉపాధ్యాయ లోకానికి ఎంతో ప్రేరణ ఇస్తుందన్నారు. కళాశాలలో బోధన , బోధ నేతర, విద్యార్థి సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ శేషు, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ సతీష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐనవోలు : భారత దేశ మేథావులు, జ్ఞానులు, ఉపాధ్యాయులు గర్వించే డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ లో గురువారం ఏకశిల స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. బాబా అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల గ్రూప్ చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత తొలిఉప రాష్ట్రపతి, మలి రాష్ట్రపతి అని ఆయన జీవిత రహస్యాలు, విజయాలు తెలియజెప్పారు. విద్యా విధానంలో అనేక మార్పులొచ్చా యని కాలానికనుగుణంగా విద్యా బోధనా జరుపాలన్నారు. అమూల్య విద్యా సేవలందిస్తున్న పాఠశాల సిబ్బందికి బహుమతులిచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, అకాడమిక్ ఇంచార్జ్ వి. అ మర్‌నాథ్, స్టాఫ్ఇన్ చార్జెస్, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకల్ని దిగ్విజయం చేశారు.

పరకాల : దేశ మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత స్థాయికి చేరేందుకు గురువు బాధ్యత ఎంతో ఉత్తమమైనదని ఆ గురువుల వద్ద విద్యాబుద్ధులతో పాటు సంస్కారం నేర్చుకొని సమాజానికి ఉత్తమమైన సేవ అందించేందుకు వివిధ రంగాల్లో స్థిరపడి సమాజం సేవ చేస్తున్న అందుకు ప్రధానమైన కారణం గురువు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, కళ్యాణ్, సాయికిరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య గురువులను ప్రతి రోజు స్మరించుకోవాలని వారి బాటలో నడిచి సమాజ ప్రయోజకులు కావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : విద్యార్థులకు విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే అని హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణ జయంతిని పురస్కరించుకొని గురువారం హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని జడ్పీఎస్ఎస్,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో జరిగిన ఉపాధ్యాయదినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం వాసంతి, సమ్మయ్య, శైలజ, ఉపాధ్యాయులు కోటయ్య, హేమలత, సాంబమూర్తి, సరితలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, నాయకులు నక్క రవి,బండారి మొగిలి,బండ చంటి రెడ్డి, చందరాజు సంతోష్, మాదం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

8న జన విజ్ఞాన జిల్లా మహాసభ విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు తడకమల్ల బ్రహ్మం, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్

నవతెలంగాణ-మహబూబాబాద్



జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు ఈనెల 8న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) హాల్ మహబూబాబాద్ లో నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్షులు తడకమల్ల బ్రహ్మం తెలిపారు. గురువారం మానుకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈమహాసభలో గత రెండు సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కార్యక్రమాల సమీక్ష భవిష్యత్ కార్యక్రమాల నిర్మాణం లాంటి అంశాల మీద చర్చ ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు, బాలికా దినోత్సవం, సైన్స్ డే లు, సహజ రంగుల హోలీ, సహజ పానీయాలు పంపిణీ, సృజనోత్సవాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన, బతుకమ్మ సంబరాలు, శాస్త్ర ప్రచారం లాంటి అనేక కార్యక్రమాలు, మూఢనమ్మకాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో మన్ననలు పొంది, జిల్లావ్యాప్తంగా 1000 కి పైగా సభ్యత్వాన్ని కలిగి రాబోయే రెండు సంవత్సరాలకు గాను ఈమహాసభ దిశా నిర్దేశం చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు. హాజరవుతున్నందున అధిక సంఖ్యలో సైన్స్ ప్రేమికులు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జేవీవీబాధ్యులు ప్రతాపని మంగపతిరావు, మైస నాగయ్య, ఎర్రంరెడ్డి ఉమాదేవి, కోశాధికారి సాహితీ శ్రీనివాస్, ఎలమందల కృష్ణ ప్రసాద్, రాధారపు సునీత, వెంపటి విజయరాజ్, బండి నరేందర్ రెడ్డి, జంపాల యాకయ్య ఆగుర్తి సురేష్, ఉప్పల శ్రీనివాస్, జక్కి నాగేశ్వర్గ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ జీవిత సాహిత్యం అంశంపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 'కాళోజీ జీవితం-సాహిత్యం' అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ డీఈఓ వాసంతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న వరంగల్ హన్మకొండ లోని లష్కర్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.1,500, రూ.1,000, రూ.500 నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు.

గురువులు నవసమాజ నిర్మాతలు

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్



గురువులు నవసమాజ నిర్మాతలు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఊరు గుండ్రాతి మడుగు ప్రాథమిక పాఠశాలలో గురు పూజోత్సవం నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంతన్ రామరాజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త ఎల్లయ్య, ఉపాధ్యాయులు ముత్యాల ప్రవీణ్ కుమార్, గోపాల్‌రావు లకు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఈప్రపంచంలో అత్యుత్తమమైన వృత్తి ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తే అని అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల కంటే విద్యాబుద్ధులు నేర్పి బ్రతుకు పోరాటాన్ని నేర్పే గురువులే నిజమైన దేవుళ్ళు అని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గొర్రె చిట్టిబాబు, యువ నాయకులు నల్ల ఆవేత్ కుమార్, కొండి సాయికిరన్ నేత, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హోలీవర్డ్స్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని హెూలీ వర్డ్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన . ప్రముఖ తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు భారతదేశ రెండవ రాష్ట్రపతి అయిన గొప్ప డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూదండ వేసి నివాళులర్పించారు. అనంతరం అనుదీప్ మాట్లాడారు. విద్యావేత్తగా, డాక్టర్ రాధాకృష్ణన్ తన జీవితాన్ని విద్యకు అంకితం చేశారన్నారు. సమాజ భవిష్యత్తును రూపొందించడంలో అధ్యాపకుల ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ, "దేశంలో ఉపాధ్యాయులు ఉత్తమ మనస్సుగలవారుగా ఉండాలి" అని ఆయన ప్రముఖంగా చెప్పారు. భావి తరాల ఆలోచనలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తూ, కరెస్పాండంట్ ఎస్తేరు జయశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమములో ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సాహితీ, అభిషేక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ. ప్రవేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల కళాశాల లెక్చలర్లు పాల్గొన్నారు.


జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఐవీ రాజకుమారి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కళాశాల నాలుగు గోడల మధ్యలోనే నిర్మాణం జరుగుతుందని, విద్యార్థుల భవిష్యత్తు దేశ పునాదులన్నారు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ రాష్ట్రపతిగా అంచలంచెలుగా ఎదిగారని ఆయన జీవిత పాఠాలను ప్రతి విద్యార్థి అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.ప్రసాద్, చాంప్లా, లక్మా లాల్, బి.జోగ్య నాయక్, సిహెచ్ సత్యనారాయణ, వేముల రవీందర్, జి.సోమన్న, టి. నాగేశ్వరరావు, డాక్టర యూ.శ్రీనివాస్, జి.సుజాత, స్రవంతి, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-గార్ల:



ఉపాధ్యాయ దినో త్సవ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ కవి రచయిత వజ్రం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ హస్పటల్ లో డాక్టర్ రాజ్ కుమార్ తో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి, రిటైర్ అయ్యాక ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన నాగేశ్వరరావును పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు కె. ఈశ్వర్ లింగం, ఎంశాంతికుమార్, జాన్, వైద్య సిబ్బంది రమా తదితరులు ఉన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు: హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హరిపిరాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందని, భావి భారత నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, సుధాకరాచారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, రవీందర్, మహేందర్, సంపత్, చంద్రప్రకాష్ , ఆంజనేయులు, రాజు, నిమ్మల రవి, మౌనిక సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాలను ప్రభుత్వం ఆదుకోవాలి..



.ముంపు బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ- మరిపెడ

వరద ముంపు గురైన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ మండలం సీతారాంతండాలో పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్ ముంపు బాధితులను పరామర్శించి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముంపు బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వచ్చి ఇచ్చిన హామీ సంతోషమే కాని, ధితులకు వెంటనే ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అంతేగాక జిల్లాలో పంటలు, వంట సమగ్ర, బర్లు లేకుండా పోయి రైతులకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆమె అధికారులను కోరారు. అంతేగాక ఖమ్మం, మహబూబాబాద్, సూర్యపేట లాంటి ప్రాంతాలలో వరద ముప్పుకు గురైన బాధితులందరికీ న్యాయం చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను కలవనున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పటాన్, రంగయ్య, జనార్ధన్, తదితరులు ఉన్నారు.

ముంపు బాధితులకు బాసటగా ఉంటాం..





157 మంది బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

కిసాన్ పరివాక సంస్థ సీఈవో డాక్టర్ వివేక్

నవతెలంగాణ- మరిపెడ

కురిసిన భారీ వర్షాలకు బీభత్సమైన వరద ముప్పుకు గురైన బాధితులకు బాసటగా ఉంటామని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు. గురువారం మండలంలోని సీతారాం తండా, బాల్ని ధర్మారం, ఊల్లెపల్లి తదితర ప్రాంతాల్లో సుమారు 157 కుటుంబాలకు నిత్యవసర సరుకులను ఆయన ఇల్లిల్లు తిరుగుతూ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇప్పటికీ చాలా సంస్థలు ముందుకొచ్చి సహకారాన్ని అందించడం అభినందనీయమని తెలిపారు. కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానవత్ భూపాల్ నాయక్ ఆదేశాల మేరకు మీకు స్వయంగా ముందుకు వచ్చామని పేర్కొన్నారు. మీరు ధైర్యంగా ఉండాలని మీకు మీము అండగా ఉంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, డివై.గిరి, మరిపెడ, కొరవి, నర్సింహులపేట, దంతాలపల్లి, సిరోలు, డోర్నకల్ మండల ఇన్‌ఛార్జులు ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు, గూగులోత్ భీమానాయక్, విష్ణు నాయక్, సిహెచ్ గణేష్, మూడు రవి, రామ్మూర్తి నాయక్, సంస్థ సిబ్బంది ఉన్నారు.

శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో..

సీతారాంతండా బాధితులకు మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, బట్టలు, శాలువాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు జి.నవీన్ కుమార్, కార్యదర్శి లీలావతి, కోశాధికారి ఎం.యాదగిరి, ఉపాధ్యక్షులు డి.సుజాత, పి.పద్మావతి ఎస్.సుజాత, దాతలు పి.సత్యనారాయణ, శ్రీ సాయి, దేవేందర్, సురేష్ తదితరులు ఉన్నారు.

బోడతండా గిరిజనుల ఆధ్వర్యంలో...

వరద బాధితులకు పలువురు గిరిజనులు సైతం ముందుకు వచ్చి సేవ చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం ఉల్లేపల్లి, భూక్య తండా, తేజావత్ తండా ప్రజలకు బియ్యం నూనె ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లపల్లి మాజీ సర్పంచ్ సిహెచ్. ప్రభాకర్, బుక్యతండా ఉప సర్పంచ్ బోడ రెడ్డి, బోడ వీరన్న, బోడా భాష, శంకర్, ధర్మ, వీరన్న, రాజు, హరిలాల్, చందులాల్, నరసింహ, రామన్న, అశోక్, వీరన్న, ఇస్లావ త్ హేమనాయక్, బోడ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవ తెలంగాణ-బయ్యారం:

స్థానిక బాలుర జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుభక్తిని చాటే విధంగా విద్యార్థులు చక్కటి పాటలతో, ధారాళమైన ఉపన్యాసాలతో అందరిని ఆకట్టుకున్నారు. గురు శిష్యుల అనుబంధానికి గుర్తుగా విద్యార్థులు ఉపాధ్యాయులను పూలదండలు వేసి, శాలువాతో సన్మానించి, గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థులందరూ బాధ్యతగా సన్మానం చేయడంతో మా బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. గురువు జాతి నిర్మాత, దార్శనికుడు, జీవితానికి వెలుగు బాటలు వేసే అక్షర యోధుడు అని కొనియాడుతూ విద్యార్థులందరూ అత్యుత్తమమైన భావాలను అలవర్చుకోవాలని, అహర్నిశలు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి ఫలితాన్ని ఆశించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.బిక్షం, సరోజా, ఎం.ధనంజయ, ఇ.లక్ష్మీనారాయణ, రామేశ్వర్‌రావు, జి.దస్తగిరి, బి.రవీందర్, బి.సుధాకర్, వి.శ్రీనివాస్, లక్ష్మయ్య, పి అరుణ, శోభ, విజయ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కుమార స్వామి సార్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ గురించి అనేక విషయాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు..

మరిపెడ:

నవ సమాజ నిర్మాతలుగా ఉపాధ్యాయులే నని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఇన్‌ఛార్జ్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ అన్నారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మెమోహన్ ఉపాధ్యాయులని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాధాకీష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని,





ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావం తో పని చేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందని, భావి భారత నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని అన్నారు.గురుపూజోత్సవం సందర్భంగా విన్ మోటర్స్ మారుతి కారు షోరూం మరిపెడ వారు పాఠశాల కు విచ్చేసి ఇన్‌ఛార్జ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, సీనియర్ ఉపాధ్యాయులు జనార్దనాచారిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహెదా, సురేష్ , బాబురావు, అనిత, రాజ కుమారి, సుధ, మంజుశ్రీ, పద్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర కీలకం

తొర్రూరు:

విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలకమని ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా జీవితంలో స్థిరపడాలంటే ముగ్గురు కారణమవుతున్నారని, వారిలో మొదటి ఇద్దరు తల్లిదండ్రులు అయితే మూడోది గురువులు అని పేర్కొన్నారు.విద్యార్థుల బాగోగుల కోసమే ఉపాధ్యాయులు పనిచేస్తారని, ఉపాధ్యాయులపై విద్యార్థులకు భక్తిభావం ఉండాలన్నారు. ప్రస్తుత విద్యావిధానంలో ఆధునిక పోకడల వల్ల విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తి తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం.సాగర్, బి శ్రీను, అధ్యాపకులు రజిత, సంధ్య, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు..

అనారోగ్యంతో కార్పొరేటర్ ఎలకంటి రాములు మృతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



గ్రేటర్ వరంగల్ 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు కిడ్నీ సంబంధిత సమస్యలతో అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కార్పొరేటర్ ఎలకండి రాములు మూడు రోజుల క్రితం అస్వస్థతకు గురై సోమవారం వరంగల్ లోని రోహిణి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో డాక్టర్లు మెరుగైన వైద్యం కొరకు మంగళవారం రాత్రి హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించారు, రాములు గతంలో టిడిపి పార్టీలో పనిచేసి తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. గతంలో జరిగిన కార్పొరేటర్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుండి 61 డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసి ఎన్నికల్లో గెలిశారు, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ బొలగాని రాములు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలగాని రాములు తెలిపారు. ఆంగ్లము - 2, జువాలజీ-1 ఖాళీగా ఉందన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో ఓసి, బీసీలకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 9వ తేదీ సాయంత్రం 4:30 గంటలలోపు కళాశాలలో అందించాలన్నారు. కళాశాల విద్యా కమిషనర్ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కళాశాల జూనియర్ అసిస్టెంట్ టి.అమరేందర్ రెడ్డి మొబైల్ నెంబర్ 95421 10611లో సంప్రదించాలన్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక హెల్త్ క్యాంప్‌లు

మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి

నవతెలంగాణ- మరిపెడ



ముంపు ప్రాంతాలల్లో సీతారాంతండా, ఊల్లెపల్లి, బాల్ని ధర్మారం గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు కొనసాగుతున్నట్లు మెడికల్ ఆఫీసర్ గుగులోతు రవి నాయక్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని డాక్టర్ రవి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సీతారాంతండా, బాల్నిధర్మారం, ఉల్లేపల్లి, ఎల్లంపేట-జమ్మికుంటతండా, చిల్లంచర్ల, బుర్కి తండ, తానంచర్ల గ్రామాలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో మరిపెడ మున్సిపాలిటీ 13వ వార్డు మైనారిటీ కాలనీ ల లో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శిబిరాల్లో మొత్తం 280మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, సాయిశ్రీ, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు నర్సయ్య ఏఎన్ఎంలు పద్మ, రాములమ్మ, మోహినమ్మ, నాగమణి, శ్రీదేవి ఝాన్సీ, రోజమణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి జీపీలో పోషణ మాసం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని గూడూరు సెక్టార్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామపరిధిలో గురువారం పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పోషణ మాసంపై అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో గూడూర్ సెక్టార్ సూపర్‌వైజర్ కళావతి, గూడూరు పోషయ అభియాన్, బ్లాక్ కోఆర్డినేటర్ చైతన్య, గూడూరు. బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ టీచర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో.. నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని మొట్ల తిమ్మాపురం గ్రామస్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. గత వారం రోజులుగా బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలోని మొట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారి పై వట్టేరు వాగు గత ఐదు రోజులుగా ఉధృతంగా ప్రవహించడంతో గ్రామ ప్రజలు మండలానికి ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆగ్రామంలో ప్రజలు, స్థానికులు నిత్యావసర సరుకులు తీసుకుపోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ తెలుసుకొని వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు గురువారం నిత్యావసర సరుకులు, కూరగాయలు ట్రాక్టర్ పై వాగు నుండి తీసుక వెళ్లి సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో మొట్లతిమ్మాపురం గ్రామ ప్రజలకు సరుకులు పంపిణీ చేశారు. దీంతో పోలీసుల సేవలను గ్రామ ప్రజలు, స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అనిల్, సతీష్ , రజిని తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ హైస్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవం



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను సత్కరించి సన్మానం చేశారు. అనంతరం సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందని, భావి భారత నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని అన్నారు. విద్యార్థులు చేసిన ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:

మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులు భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నిర్వహించిన వేడుకల్లో మండల నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని, విధులు నిర్వహించాలన్నారు. సమాజంలో ఉపాధ్యాయ పాత్ర ఎంతో గొప్పదని, అన్ని వృత్తులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, అంజయ్య, శ్రీధర్, ప్రభాకర్, సువర్ణ, హైమ, విద్యార్థులు పాల్గొన్నారు.





కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు భరోసా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-రేగొండ

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ప్రతి ఆడబిడ్డకు భరోసాని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రేగొండ తహసీల్దార్ శ్వేతారావు అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై రేగొండ ఉమ్మడి మండలంలోని 81 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ప్రతి పథకాన్ని అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సబబు కాదని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి భర్త పున్నం రవి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రాంప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, మేకల బిక్షపతి, రాజేశ్వరరావు, ఓం ప్రకాష్, మైస బిక్షపతి, ఏనుగు రవీందర్, పట్టేమ్ శంకర్, లెంకల పల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.



లింగాకర్షక బుట్టలపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

మండలం గ్రామంలోని సేవా స్ఫూర్తి ఫౌండేషన్, జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భారతీయ వరి పరిశోధన సంస్థ వారు అభివృద్ధి చేసిన లింగాకర్షక బుట్టల వినియోగంలో వరిసాగు చేసే అభ్యుదయ రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. మోగి పురుగు పర్యవేక్షణ, నియంత్రణకు లింగాకర్షక బుట్టలను రైతుల పొలాల్లో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతి రెడ్డి, రాంబాబు, సుధాకర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో ఆశాడే సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, పలిమెల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపెల్లి డీడీఓ డాక్టర్ ఎం మౌనిక అధ్యక్షతన గురువారం ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రకాల జాతీయా కార్యక్రమాలపై సమీక్షించారు. ఆశాలు, ఏఎన్ఎంల రికార్డులు పరిశీలించి, సలహాలు సూచనలు ఇచ్చారు. గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రి సేవలు విని యోగించుకోవాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, అలసట తదితర లక్షణాలు ఉంటే పరీక్షించి తగు సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో రోజువారి జ్వర సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టి శుభ్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయ్‌కుమార్(ఎమ్ఎల్ హెచ్‌పి) హెచ్ఈఓ సోనాజీ, సూపర్వైజర్ మసుక్ అలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, విజిటర్స్ సమ్మక్క, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అండగా ఉంటుంది

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. గురువారం కాటారం మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మండలంలోని వీరాపూర్ గ్రామంలో గుంటి చిన్న మల్లయ్య మరణించగా బాధిత కుటుంబాన్ని, విలసాగర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పెండ్యాల రజితను, పప్పుల డేవిడ్ చేయి ఫ్రాక్చర్ కాగా డేవిడ్‌ను, కముగంటి వెంకటేశ్వరరావు ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గంగపూరి గ్రామంలో గోనే పద్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్దిదారుల ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహా ముత్తారం మండలానికి 19 చెక్కులు, మహదేవ్ పూర్ మండ లానికి 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పలిమెల మండలానికి 6 చెక్కులు ఇతర మండలాలకు చెందిన 31 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంత్రి వ్యక్తిగత పీఏ ఆకుల చంద్రశేఖర్ చెక్కులు అందజేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో చెక్కులు మంజూరు కాగా లబ్దిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి స్వల్పంగా పెరిగిన వరద

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి గురువారం మేడిగడ్డ బ్యారేజ్‌కి 8లక్షల35వేల800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు అన్నారం సరస్వతి బ్యారేజ్‌కి 5లక్షల29వేల370 క్యూసెక్కుల నీటి ప్రవాహం రావడంతో 66గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. కాళేశ్వరం త్రివేణి సంఘమం వద్ద 11.400 మీటర్ల వరకు ప్రవాహం కొనసాగుతోంది.









మానుకోట రైతాంగం అతలాకుతలం

పంటలు వరదపాలు.. ఇసుకమేటలు..!

ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రకృతి ప్రకోపించి అన్నదాతను ఆక్రోసానికి గురిచేసింది. సంపన్నుల పాపం అన్నదాతకు శాపంగా మారింది. విలయతాండవం చేసిన ప్రకృతి వరదలు వర్షాలు అన్నదాతను నట్టేటముంచాయి. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఇంటింటికో వ్యధ వెంటాడుతోంది. అన్ని వర్గాల ప్రజలు వర్షం వరద బీభత్సానికి గురయ్యారు. ప్రధానంగా రైతులకు చెందిన పంట పొలాలు, విద్యుత్ మోటార్లు, బావులు, స్టాటర్లు, సర్వీస్ వైర్లు, పశువులు అన్నీ వరద తాకిడికి అతలాకుతలం అయ్యాయి. ఆకేరు, మున్నేరు, పాలేరు పరివాహక ప్రాంతాల్లో సేద్యం చేస్తున్న రైతులకు కన్నీరే మిగిలింది. కనీవినీ ఎరుగని రీతిలో మూడు దశాబ్దాల తర్వాత వరద తాకిడి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలో 558 ఆవాసాలు వరద తాకిడికి గురైనట్టు సమాచారం. జిల్లాలో 19,000 మంది రైతులకు చెందిన 30,000 ఎకరాలలో పంట దెబ్బతిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి అంచనాష్టం ఇంకా ఎక్కువగానే ఉంటుందని రైతులు అంటున్నారు. పత్తి పంటకు సంబంధించి 4302 మంది రైతులకు చెందిన 5764 ఎకరాలు వరద పాలయ్యాయి. 2001మంది రైతుల 2796ఎకరాల మొక్కజొన్న, 53మంది రైతులకు చెందిన 97 ఎకరాల పెసరపంట, 11794మంది రైతుల 16810ఎకరాల్లో వరి పంట, 1422మంది రైతులకు చెందిన 2172 ఎకరాల్లో మిరప, పసుపు పంట ధ్వంసమైనట్టు అధికారులు నివేదికలు తయారు చేశారు. జిల్లావ్యాప్తంగా 19,572 మంది రైతులకు చెందిన 27,639 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. అలాగే వరదలో కొట్టుకుపోయిన మోటార్ల విలువ ఒక్కోటి రూ.20,000 నుంచి రూ.50 వేల వరకు ఉటుందని రైతులు చెబుతున్నారు. కాగా రైతులు వరి, మిరప ప్రతి పసుపు మొక్కజొన్న పంటలను విరివిగా సాగు చేశారు. ఇప్పుడిప్పుడే మొక్కలు పెరుగుతున్న క్రమంలో వరద వచ్చి తీరని నష్టం మిగిల్చింది. ప్రధానంగా ఆకేరు, మున్నేరు, పాలేరు పరివాహ ప్రాంతాల్లోని పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ఆ మూడు వాగులను సాగునీటిని ఆసరా చేసుకుని వేలాది మంది రైతులు విద్యుత్ మోటార్లు స్టార్టర్లు పెట్టి పంటలు పండించుకుంటున్నారు. వరదల మూలంగా రైతులకు చెందిన మోటార్లు, స్టాటర్లు సర్వీస్ వైర్లు గల్లంతయ్యాయి. మరికొన్ని నీటిలో మునిగి కాలిపోయి పనికిరాకుండా పోయాయి. పంట పొలాలకు నష్ట పరిహారం ఇస్తున్నారని, మరి ఇసుక మేటలు తొలగించడానికి, విపరీతం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎకరానికి రూ.50,000 ఇవ్వాలి : రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పంట పొలాల్లో అధికమొత్తంలో ఇసుక మేటలు వేసాయి. దానిని తొలగించడానికి ఎకరానికి రూ.50,000 ఇవ్వాలి. ప్రధానంగా ఆకేరు, పాలేరు, మున్నేరు వాగుల పరివాహక ప్రాంతాల్లో విపరీతంగా వచ్చిన వరదలతో పంట పొలాలు ఇసుకమేటలు వేశాయి. బోరు బావులు వ్యవసాయ బావుల్లోనూ మట్టి, చెత్త చెదారం తొలగించడానికి నిదులు ఇవ్వాలి.

వామ్మో.. ఒంటి నొప్పులు..?

ఆస్పత్రిలో చేరుతున్న జ్వర పీడితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కూర్చుంటే. లేవలేక పోతున్నారు. నడుద్దామంటే నడక రావడం లేదు. జాయింట్లు, కీళ్లు, ఒంటి నొప్పులతో ఎందరో అవస్థ పడుతున్నారు. ప్రస్తుతం మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు పలు గ్రామాల్లో జ్వరాల బారినపడిన వారి పరిస్థితి ఇలా ఉంది. జ్వరం తగ్గినప్పటికీ నొప్పుల తీవ్రత వదలడం లేదు. ఇటీవలి కాలంలో భారీగా వర్షాలు కురవడంతో విషజ్వరాలు విపరీతంగా ప్రబలాయి. దీంతో ఇంటికి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కీళ్లు, ఒళ్లు నొప్పులు, కాళ్ల వాపులు తగ్గకపోవడంతో చికిత్స కోసం మళ్లీ ఆస్పత్రి బాట పడుతున్నారు. బాధ భరించలేక కొందరు ఆస్పత్రుల్లోనే ఇన్ పేషంట్లుగా చేరుతుండగా మరికొందరు వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నారు.

నెలరోజులుగా జ్వరాలే..

నెల రోజులుగా వైరల్ జ్వరాలతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వీటిని అరికట్టేందుకు వైద్యారోగ్యశాఖ కనీస చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందిన వారే ఇప్పటి వరకు సుమారు 2 వేలకు పైగా ఉంటే ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు అంతకు మూడింతలు ఉన్నట్లు తెలుస్తోంది.తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు 50నుంచి 70 మంది జ్వరాల బారిన పడిన వారే వస్తున్నారని అక్కడి వైద్యులు చెబుతుండటం



గమనార్హం. పెరుగుతున్న జ్వర పీడితుల దష్ట్యా ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

మంచానికే పరిమితం..

జ్వరం తగ్గి నెల గడిచినా కాళ్ల వాపులు, కీళ్లు, ఒళ్లు నొప్పులు తగ్గకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. నొప్పుల తీవ్రత అధికంగా ఉండటంతో రోజుల తరబడి మంచానికే పరిమితం కావాల్సి వస్తోంది. ఫలితంగా ఏ పని సొంతం చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. నొప్పుల బాధను తట్టుకోలేక ఆసుపత్రికి వెళ్లి మందులు వాడుతున్నారు. బాధ భరించలేక వివిధ రూపాల్లో చికిత్స పొందుతుంటే మారుమూల గ్రామాల్లో బాధితుల పరిస్థితి మరోరకంగా ఉంది. జ్వరాలు తగ్గి నెలలు గడుస్తున్నా నొప్పులు తగ్గకపోవడంతో వైద్యులను సంప్రదించి జేబులు ఖాళీ చేసుకుంటు న్నారు. ఇప్పటికైనా మండల పరిషత్, వైద్యారోగ్యశాఖ అధికారులు పారిశుద్యాన్ని మెరుగుపరిచి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కొన్ని రోజుల వరకు ఉంటుంది

- రామ్ ప్రసాద్ రెడ్డి...వైద్య నిపుణులు

డెంగీ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలు వచ్చి తగ్గిపోయాక కూడా ఇన్ఫెక్షన్, విష ప్రభావం కొన్ని రోజుల వరకు శరీరంలో ఉంటుంది. కీళ్లు, ఒళ్లు నొప్పులు ఒకేసారి తగ్గవు. క్రమేపీ తగ్గుకుంటూ వస్తుంటాయి. శరీరంలో ఉన్న రోగనిరోధక శక్తిని బట్టి నొప్పులు తగ్గుతుంటాయి. ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలి. విశ్రాంతి ఎక్కువగా తీసుకోవాలి. వైద్య నిపుణులు రాసిన మందులే వాడాలి.

పనులు చేసుకునే పరిస్థితి లేదు : భాగ్యమ్మ, పేషెంట్



వారం రోజులుగా తీవ్ర జ్వరంతో పాటు కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు ఎక్కువవుతున్నాయి. జ్వరం తగ్గినా నొప్పులు తగ్గే పరిస్థితి లేదు. కనీసం పనులు చేసుకునే ఓపిక కూడా లేదు. నిల్చుంటే కూర్చులేకపోతున్నాను. కూర్చుంటే లేవడానికి తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోంది.



ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-రేగొండ

తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి పున్నం రవి తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశాడు. కాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ యూత్ నాయకులు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై పున్నం రవితో కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు, పలువురు కాంగ్రెస్ నేతలు పున్నం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు రాజు, బ్రహ్మం, కిరణ్, తరుణ్, సురేందర్, కార్తీక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



తాసిల్ధార్ ఎదుట మహిళ బైండోవర్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ గ్రామానికి చెందిన మహిళ జనగాం సరోజన భూవివాదం విషయంలో తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ ముందు ప్రవేశపెట్టగా తాసిల్దార్ సదరు మహిళను బైండోవర్ చేసినట్టు మహదేవపూర్ ఎస్సై కే పవన్‌కుమార్ తెలిపారు. ఆరు నెలలు సత్ప్రవర్తనతో ఉండకుంటే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని ఎస్ఐ తెలిపారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన ఘనత మంత్రిదే..

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-మహాదేవపూర్

అత్యంత వెనుకబడిన మంథని నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన ఘనత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకే దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018లో కాటారం మండలానికి మంజూరైన మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలను నాయకులు అధికారుల నిర్లక్ష్యంతో భవనం లేదన్న కారణంతో పెద్దపెల్లి జిల్లా వెంకటాపూర్‌లో 2019 లో ప్రారంభించారన్నారు. గత సంవత్సరం నుండి పాఠశాల భవనము శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేయడంతో అధికారులు బీసీ గురుకుల పాఠశాలను రామగుండానికి తరలించేందుకు ప్రయత్నించారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చొరవతో కాటారం మండల కేంద్రానికి తరలించి పాఠశాలను ప్రారంభించారన్నారు. మంథనిలో జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, కాటారంలో పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజీ, గురుకుల పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయం, గంగారంలో మోడల్ స్కూల్, మహాముత్తారం మండలం యామన్ పెల్లిలో కస్తూర్బా విద్యాలయం, మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ఇంటర్ ఒకేషనల్ కాలేజ్ కస్తూర్బా హాస్టల్ ఏర్పాటుతో మంథని నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా విరాజిల్లుతుందన్నారు. దీనికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేసిన కృషే అని అన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి : అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బారి వర్షాలతో పత్తి, వరి తదితర పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం అందజేయాలని ప్రభుత్వానికి యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి. మంచిర్యాల, పెద్దపెల్లి మహబూబాబాద్, ములుగు, హనుమకొండ, జనగాం, నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్,ఖమ్మం తదితర జిల్లాలలో భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాలలో పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి, వరి, మొక్కజొన్న, కంది, సోయాబీన్ తదితర పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. రైతులను, మంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కృష్ణమూర్తి కుటుంబానికి చెన్నూర్ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్‌గా పనిచేసిన గుడాల కృష్ణమూర్తి అకాల మృతి విధితమే. బాధిత కుటుంబాన్ని గురువారం చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శిం చారు. నాయకులు, అభిమానులతో కలిసి కృష్ణమూర్తికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

8న దళితబంధు లబ్దిదారుల సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం దళిత బంధు కోసం మంథనిలో8వ తేదీన సమావేశం ఉన్నదని, మండలంలోని దళితబంధు లబ్ధిదారులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సంపత్ కోరారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఆయనవెంట నాయకులు లింగాల రామయ్య, మెరుగు నరసింహా స్వామి, గట్టయ్య ఉన్నారు.



కార్మిక సమస్యల పట్ల గేట్ మీటింగ్

నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణి కోల్డ్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై భూపాలపల్లి ఏరియాలోని కేటికే-6 గనిలో కార్మిక సమస్యలపై ఫిట్ సెక్రటరీ పునీత్ రావ్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. బీఎంఎస్ సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు కార్మిక సమస్యలపై దేశవ్యాప్తంగా ఉన్న గనులపై మెమోరాండాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు పంద్రాల మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజేందర్, కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్ , నాయకులు కదారి శంకర్, ఓరం లక్ష్మణ్ , రాసకట్ల నర్సింగారావు, సవన్‌కుమార్, బత్తుల స్వామి, చిట్యాల ప్రవీణ్, పిట్ సహాయ కార్యదర్శి రమణారెడ్డి, షిఫ్ట్ ఇంచార్జ్ శివ కుమార్, రమేష్, కేటికే- 8 పిట్ సెక్రటరీ అడప రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమరయ్య వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో గురువారం మనుబోతుల కొమరయ్య 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేటీకే -5 గని ఆవరణలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి వేడుకలకు బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి రమేష్ పూలమాల వేసి అంజలి ఘటించిన అనంతరం మాట్లాడారు. కార్మిక లోకానికి కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, పి నారాయణమూర్తి, కే తిరుపతిరెడ్డి, వై ప్రకాష్ , యు కుమారస్వామి, ఎన్ నాగేంద్రబాబు, ఎస్ సత్తి, వి రాజేందర్, టి. రమేష్, కూరపాటి శ్రీనివాస్, ఎం. చంద్రయ్య , బెల్లం శ్రీనివాస్, సిహెచ్. రామచందర్ , కె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఉపాధ్యాయుడికి ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-మహాదేవపూర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ఆదివాసి అడవి బిడ్డలకు నివాసం ఏర్పాటు చేసి, వారికి ఆశ్రయమిచ్చి అండగా నిలిచి వారి భవిష్యత్తుకు బాటలు వేయించిన మహాదేవపూర్ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) తెలుగు ఉపాధ్యాయులు గౌరివేణి రాజయ్యకు ఉత్తమ పురస్కారం లభించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయుడిగా గురువారం సన్మాన సత్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ తెలుగుభాష ఉపాధ్యాయ ఉపాధ్యాయ పురస్కారం రావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహా ముత్తారం మండలం ఉట్లపల్లి గ్రామాన్ని చెందిన బీసీల లక్ష్మయ్య కొంతకాలంగా అనారోగ్యంతో గురువారం మతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం ఉట్లపల్లి నుండి తన అత్తగారు ఊరైన మలహర్ మండల్ రుద్రారం గ్రామంలో నివసిస్తున్నారు. దశాబ్ది కాలం పాటు ఆదివాసీ గిరిజన తుడుం దెబ్బ ప్రజా సంఘాలలో పనిచేస్తూ కాటారం మహాదేవపూర్ మహాముత్తారం మలహర్ మండలాలతో పాటు అనేక గ్రామాలలో గిరిజనుల హక్కుల కోసం పోరాటాలు చేశారు. అంచనాంచలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలో ఉపాధ్యక్షులుగా పనిచేస్తూ వచ్చారు ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంఘం నాయకుడు కుడిమీద సమ్మయ్య దొరతో ఇతర ఆదివాసీ సంఘాలతో పనిచేస్తూ గిరిజనుల కోసం అనేక పోరాటాలు చేశారు. అతని మృతి పట్ల పలు గిరిజన సంఘాలు సంతాపం సానుభూతి వ్యక్తం చేశాయి.